వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 17, ఏప్రిల్, 2023 16 పేజీలు

### రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి



16లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 35
సహర్
ఉ॥ 04 : 32



# రామప్ప రాజసం





వివరాలు 2లో..

- యునెస్కో గుర్తింపుతో మరింత వైభవం
- శిల్పం, వర్ణం, కృష్ణం, వేడుకకు సర్వం సిద్ధం
- ప్రముఖుల రాకతో కళకళలాడుతున్న రామప్ప ఆలయం
- సినీ కళాకారులు తమన్, శివమణి, కార్తీక్, నవీన్ ల రాక
- 300ల మంది కళాకారుల బృందంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు
- ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న జిల్లా అధికారులు







వెంకటాపూర్ (రామప్ప), ప్రభాతవార్త : ఏప్రిల్ 18న ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని యునెస్కో గుర్తింపు పొందిన ములుగు జిల్లా పాలంపేటలో గల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప ఆలయం వద్ద తెలంగాణ రాష్ట ప్రభుత్వం పర్యాటక, ఆర్కియాలజీ శాఖల సహకారంతో ములుగు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శిల్పం, వర్ణం, కృష్ణం సెల్ బరేటింగ్ ది హెరిటేజ్ రామప్ప పేరుగా మెగా వేడుకలను నిర్వహించనున్నారు. వేడుకని పురస్కరించుకుని రామప్ప దేవాలయంలో ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్.తమన్, ప్రముఖ డ్రమ్స్ వాయిద్యకారుడు శివమణి, సింగర్ కార్తీక్, ఫ్లూటిస్టు నవీన్‌తో పాటు 300 మంది కళాకారులతో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలో రామప్ప ఆలయాన్ని నిర్మించి 2023 మార్చి 31 నాటికి 810 ఏండ్లు పూర్తయ్యాయి. క్రీ.శ. 31.03.1213న నిర్మాణం పూర్తయినట్లుగా ఆలయ శాసనంలో ఉన్నది. నాడు కాకతీయ చక్రవర్తి గణపతి దేవుడు సైన్యాధిపతి రేచర్ల రుద్రుడు ఆలయం నిర్మించగా, నాటి ప్రఖ్యాతి శిల్ప రామప్ప ఈ గుడిని మహాద్భుతమైన కళాఖండంగా మలిచాడు.

## ఎవరిని నమ్మించి మోసంచేసేందుకు
# నిరుద్యోగ మార్చ్!



16లో..

- పేపర్‌లీక్ చేసి బుకాయిస్తున్న దొంగ బండిసంజయ్..!!
- తంబాకు బ్యాచ్‌కు చదువుల విలువ ఏం తెలుసు..
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రశ్నపత్రం లీక్‌చేసి బుకాయిస్తున్న దొంగ బండి సంజయ్ అని, ఎవరిని నమ్మించి మోసం చేసేందుకు నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు.

# బతుకు పోరాటం



2లో..

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్: ఎండలు తీవ్రంగా ఉండటంతో అనేకమంది తమ పనులను కూడా వాయిదా వేసుకుని ఇంటివద్దనే కూలర్లకు అతుక్కుపోయి ఉంటున్నారు. కాని పేదరికంలో ఉండి ఏరోజుకారోజు పనిచేస్తేనే పూటగడిచే కుటుంబాలకు ఎండైనా వానైనా కూలికి పోకతప్పదు.

# రామప్ప రాజసం

(మొదటి పేజీ తరువాయి..)

కాకతీయుల సామాజిక, సాంస్కృతిక కేంద్రంగా ప్రసిద్ధి పొందిన ఈ ఆలయం అనేక దండయాత్రలు, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని నేటికి సజీవ శిల్పకళా నైపుణ్యంతో అలరారుతున్నది. ఇక్కడ కొలువైన శివుడు రుద్రేశ్వరుడిగా, రామలింగేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు.

ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయం తొలిసారిగా ఈ నెల 18న ప్రపంచ వారసత్స ఉత్సవాలను వైభవంగా జరుపుకొంటున్నది. శిల్పం వర్ణం కృష్ణం, సెలబ్రేటింగ్ ది హెరిటేజ్ ఆఫ్ రామప్ప పేరుతో వేడుకలకు ముస్తాబైంది. గతంలో ఇక్కడ ఎన్నో ఉత్సవాలను జరిగినా యునెస్కో గుర్తింపు తరువాత వేడుకల నిర్వహణ ఇదే తొలిసారి. శిల్పిచేత నిర్మితమైన అద్భుతమైన కట్టడం మన రామప్ప, శిల్పి పేరుతో ప్రసిద్దిగాంచి శిల్ప కళా నైపుణ్యంతోనే విశ్వఖ్యాతిని గడించిన రామప్ప ఆలయం తెలంగాణకు తలమానికం. నాట్యం నుండి శిల్పం పుట్టిందా .. శిల్పం నుండి నాట్యం పుట్టిందా .. అని ఆశ్చర్యపోయేంత గొప్ప సౌందర్యం ఇక్కడ శిల్పానిది. ఎందరో కవులు, కళాకారుల హృదయాలను కవితలుగా .. పాటలుగా ప్రవహింపజేసిన నేపథ్యం ఒక్కడి కళా నైపుణ్యానిది. ఈ లయ సౌందర్యాన్ని .. శిల్ప లావణ్యాన్ని .. చూడ కన్నులు చాలవు. వర్ణించ భాష లేదంటే అతిశయోక్తి కాదు.... రామప్ప ఆలయం ఒక్క శిల్పకళా శిఖరమే కాదు. పేరిణి తాండవం, కోలాటం, ప్రేంఖణం, చిందు నృత్యాలను దాచిన దృశ్య పేటిక. సామాజిక చైతన్యానికి ప్రేరణనిచ్చే వేదిక. నీటి విశిష్టతను తెలిపే .. నీరే నాగరికతకు పునాది అని చాటే వారసత్వపు జాడ, పూల, లతలు, హంసలు, ఏనుగులు, గుర్రాలు, మొసళ్ళు, పక్షులు, ఇలా సకల చరాచర జీవ శిల్పాలతో నీటి ద్వారా అల్లుకునే జీవ వైవిధ్య ప్రాముఖ్యాన్ని వివరించే సాంస్కృతిక పూదోట. 2020 ఫిబ్రవరిలో చైనాలో జరగాల్సిన యునెస్కో సమావేశాలు కరోనా కారణంగా వాయిదా పడ్డాయి. అప్పటి నుండి రామప్పకు గుర్తింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం తరుపున కేంద్రానికి నిత్యం విజ్ఞప్తులు వెళ్ళాయి. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు ఢిల్లీకి వెళ్ళి కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రికి వినతి పత్రాలు ఇచ్చారు. చివరికి 2021, జూలై 5న రామ్పకు ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు దక్కింది. ముఖ్యంగా ఇసుకపై ఆలయ నిర్మాణం, నీటిలో తేలియాడే ఇటుకలతో గోపుర నిర్మాణం, నాడు ఆలయ నిర్మాణానికి వాడిన రాళ్ళు నేటికి రంగును కోల్పోకుండా ఉండడం వల్ల ఈ ఘనత సాధ్యమైంది. ప్రపంచ వ్యాప్తంగా 225 కట్టడాలు యునెస్కో వారసత్వ హోదా గుర్తింపు కోసం పోటీ పడగా రామప్ప కట్టడం యునెస్కో జాబితాలో చోటు సంపాదించుకోవడం భారతీయులందరికి గర్వకారణం. యునెస్కో రామప్పకు వారసత్వ హోదా ఇవ్వడం ద్వారా ఎనిమిది వందల సంవత్సరాల నాటి రామప్ప దేవాలయానికి తగిన గుర్తింపు లభించింది. రామప్ప గుడి ఆలయ నిర్మాణంలోని చిత్ర కౌశలం, శిల్పనైపుణ్యం వర్ణించలేనివి. జాతీయ వారసత్వ సంపదగా ఉండి, అంతర్జాతీయ గుర్తింపు పొందిన రామప్ప ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంది. కాబట్టి, కేంద్రం కూడా కొన్ని నిధులు ఇచ్చి రామప్పను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

కేంద్ర సహాయం కోసం ఎదురు చూడకుండా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం తరుపున రూ.4.21 కోట్ల నిధులు మంజూరు చేసి, పరిరక్షణ పనులు చేపట్టారు. గ్రామీణాభివృద్ధి శాఖ నుండి రూ.10లక్షలు మంజూరు చేశామని, మరిన్ని నిధులను సమకూరుస్తామని, రోజు వారి నిర్వహణకు రూ.82లక్షలు, రూ.3కోట్లతో కామేశ్వరాలయ పునఃరుద్ధరణ, ఈశాన్య భాగంలో ప్రాకారం పునరుద్దరణ, లైటింగ్, భవనాల నిర్మాణం, తూర్పు ద్వారం నుండి ఇప్పటికే ఉన్న రాతి మార్గాన్ని పొడిగించడం వంటి పలు పనులు కొనసాగుతున్నాయని మంత్రులు వివరించారు. దీని ద్వారా భవిష్యత్తులో మరిన్ని నిధులు వచ్చి అభివృద్ధి జరిగే అవకాశం ఉంది. రామప్ప అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా దేశవ్యాప్త గుర్తింపుకు నోచుకుంటుందని మంత్రులు తెలిపారు.

# బతుకు పోరాటం

డబ్బులు వస్తేనే ఆ రోజుకు తిండి లేదంటే పస్తులుండాల్సిందే. అలాంటి పేదలు అనేక మంది ఈ ఎండల్లో కూలి పనులు చేసుకుంటూ గ్రామాల్లో జీవిస్తున్నారు. ఇప్పుడు మిరప తోటల సీజన్ కావడం, ఇదే సమయంలో సూర్యభగవానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నప్పటికీ ఈ నిరుపేదలకు తప్పడంలేదు. ఎండలు ఉన్నా కూలికి పోతేనే నాలుగు పైసలు. అవి వస్తేనే కుటుంబం గడిచే పరిస్థితి ఉండటంతో ఈ మండు టెండల్లోనే మిర్చితోటలకు పోయి మిరప కాయలు కోస్తున్నారు. అయితే మహబూబాబాద్ జిల్లాలోని అనేక మండలాలో మిర్చితోటలు వేరడానికి పోతున్న కూలీలు ఈ ఎండనుండి కొంతలో కొంతనైనా ఎండతీవ్రతను తమను తాము కాపాడుకోవడం కోసం గొడుగులను తీసుకుని పోయి ఒక చేత్తో గొడుగు పట్టుకుని మరోచేత్తో మిరప కాయలను కోస్తున్నారు.కొందరు ఉదయం7గంటలకు పోయి మద్యాహ్నం 1గంటకు కోసి ఇంటికి చేరుతారు. మరికొందరు ఉదయం 9గంటలకు పోయి సాయంత్రం 4గంటల వరకు కోస్తారు. ఈ కూలీలకు రోజుకు రూ.200 వందలు ఇస్తారు .ఈ ఎండలకు పోవాలని లేకపోయినా పేదరికం బలవంతగానే పనికి పోయే విదంగా చేస్తుంది. ఒక వేళ్ల పనికి పోక పోతే ఇబ్బందే అందుకని కష్టమైనా మిరప ఘాటు భరించలేక పోయినా, దీనికి తోడు ఎండకు చమటలు మట్టినా, ఎండలకు తట్టుకోలేని పరిస్థితి ఉన్నా.. పొట్ట కోసం తప్పడంలేదని అందుకే గొడుగులను పట్టుకుని మిర్చికాయలను కోస్తున్నామని మహబూబాబాద్ మండలంలోని కేవ్లాతండ కూలీలు తెలిపారు. పేదలుగా పుట్టిన మాకు ఈ పనులు తప్పవని ఏ ప్రభుత్వాలు వచ్చినా మా పేదరికం పోవడంలేదని అవేదనతో చెప్పారు కూలీలు.

## మీ ఆత్మీయతే నాకు కొండంత బలం

### ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలి

### ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నడికూడ,ప్రభాతవార్త:

మీ కోసం ఎల్లపుడూ నిస్వార్ధంగా సేవ చేయడానికి ఎల్లప్పుడూ నేను సిద్దంగా ఉంటానని మీ ఆత్మీయతే నాకు కొండంత బలమని అందుకే రెండు సార్లు మీ ఆశీస్సులతో మీరంతా నా బలగమై అఖండ విజయాన్ని అందించారని పరకాల శాసన సభ్యులు చల్లా దర్మారెడ్డి అన్నారు. నడికూడ మండలంలోని ధర్మారం, కౌకొండ, రామక్రిష్టాపూర్, కంఠాత్మకూర్, నడికూడ గ్రామాల బీఆర్ఎస్ కుతుబ్ సభ్యులతో దామెర మండల కేంద్రంలోని ఏ ఎన్ఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని అన్నారు.పార్టీని మూడో సారి అధికార ంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు అందరు కృషి చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత ్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలనపి సూచించారు.కేంద్రం వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేఖ విదానాలను కూడా ప్రజలకు వివరించాలన్నారు.సొంత స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి సీఎం కేసీఆర్ 3 లక్షలు ఇస్తున్నారని నడికూడ మండలంలో అర్హత ఉండి డబుల్ బెడ్రూం లేని వారు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.తెలంగాణ వచ్చాకే రాష్టంలో అని రకాల సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు.గ్రామాల్లో బీజేపి నాయకులు యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని యువతే వారిక బుద్ది చెప్పాలన్నారు.గత ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవని కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక వ్యవసాయానికి అన్ని విదాలుగా ఆదుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిదులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్తామే హింద్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు పంపిణీ

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని సారపాక పట్టణంలో సాజిదా మజీద్‌లో జమాతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా ఈద్ కిట్లును ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఐటీసీ పిఎస్‌పిడి హెచ్ఆర్ శ్యామ్ కిరణ్ మాట్లాడుతూ.. ఐటీసీ ముస్లిం ఎంప్లాయిస్ మరి కొంతమంది ముస్లిం కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టి నిరుపేదలు కూడా పండగ ఘనంగా జరుపుకోవాలని పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. జమాతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో 14 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. హెచ్ఆర్ మేనేజర్ మరిడాల శ్రీనివాస్, ఐటీసీ ట్రేడ్ యూనియన్ నాయకులు కనకమెడల హరిప్రసాద్, పాల్గొన్నారు.

# తులసమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు

### -లచ్చిగూడెంలో తులసమ్మకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని లచ్చిగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత తులసమ్మ తల్లిని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదివారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. గత రెండు రోజులుగా లచ్చిగూడెం గ్రామంలో తులసమ్మ అమ్మవారి జాతరను గ్రామస్తులు వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే వీరయ్యను స్థానిక సర్పంచ్



చంటి పలువురు గ్రామస్తులు సాదరంగా స్వాగతం పలికి ఆలయంలోకి తీసుకువెళ్ళారు. అనంతరం తులసమ్మ వారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తెల్లం నరేష్, ఉబ్బా వేణు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణ అవగాహన సదస్సు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో భద్రాచలం ఫైర్ ఆఫీసర్ గుర్రపు శ్రీనివాస్ భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ ఆధ్వర్యంలో అగ్నిమాపక అవగాహన సదస్సు నిర్వహించారు. ఆసుపత్రిలో జరిగే అగ్ని ప్రమాదాలు ఎలక్ట్రిక్ ఫైర్స్, గ్యాస్ ఫైర్స్, కెమికల్ ఫైర్స్, ఆయిల్ ఫైర్స్, రెస్పిరేషన్స్ మెథడ్స్ గురించి ఫైర్ ఆఫీసర్ డాక్టర్స్, స్టాఫ్ నర్స్, సెక్యూరిటీ సిబ్బంది, ఆసుపత్రిలో చికిత్స కోసం వచ్చిన ప్రజలకు అగ్ని ప్రమాదాల గురించి వివరించారు. ప్రాక్టికల్‌గా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ ప్రవీణ్, అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్ మాన్ కోదండ రామిరెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ కుమారస్వామి, ఫైర్ మెన్స శివాజీ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్య బాధితుడికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆర్థిక సహాయం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

పట్టణానికి చెందిన నిరుపేద కార్మికుడు చిలుకూరి శ్రీను గ్రామపంచాయతీ కార్యాలయంలో డైలీ వర్కర్‌గా పని చేస్తూ గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో పనికి వెళ్ళలేక ఆపరేషన్ చేయించుకోవటానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ భద్రాద్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న సంస్థ కార్యదర్శి కంభంపాటి సురేష్‌కుమార్ స్పందించి సభ్యుల సహకారంతో తక్షణ సాయం కింద రూ.25వేల నగదు గ్రామపంచాయతీ ఈఓ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా బాధితుడు శ్రీనుకు ఆదివారం అందించారు. అలాగే శ్రీను కుటుంబానికి స్థానిక దుర్గా స్వీట్స్ యజమాని బిర్రు సుధాకర్ కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చారుగుళ్ళ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు కామేశ్వరరావు, ముర్ల రమేష్, కృష్ణార్జునరావు, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వైఫల్యాలను నిరసిస్తూ కాంగ్రెస్ వంట వార్పు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

రోడ్ల మరమ్మత్తు నిర్మాణాల్లో ఎమ్మెల్యే వైఫల్యాలను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టిన సంఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆదివారం నెలకొంది. మండల కేంద్రంలో నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి అభివృద్ధికి నోచుకోక అధ్వానంగా మారిపోయింది. అలాగే మండల కేంద్రంలోని ఉప్పరపల్లి రహదారి గుంతలు పడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారులతో ప్రయాణికులు అవస్థలు పడటమే గాక స్థానికులు సైతం దుమ్ముతో పడరాని పాట్లు పడుతున్నారు. ఇటీవలే ఎమ్మెల్యే ఇట్టి అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. కేవలం శంకు స్థాపనలే కనిపిస్తున్నాయి తప్పా అభివృద్ధి పనులు జాడా లేకుండా పోయాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అంతే గాక మండలంలో సైతం పలు గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారిపోయాయి.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో వంట వార్పు..**

కాగా ప్రధాన రహదారులు ఇంత అద్వానంగా ఉన్నా ప్రభుత్వం గాని స్థానిక శాసన సభ్యులు కాని ఏ మాత్రం పట్టించుకోవడం లేదంటూ కాంగ్రెస్ పార్టీ ఆందోళనకు సిద్దమైంది. ఈ మేరకు ప్రధాన రహదారిపై వంట వార్పు నిర్వ హించారు. అలాగే రహధారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేపట్టారు. మండుటెండలో సైతం ఆ పార్టీ నాయకులు, కార్యకర్త లంతా రోడ్డుపై బైఠాయించి ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినా దాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ మాట్లాడుతూ మండలంలో రోడ్ల దుస్తితి రాష్ట్రంలో మరెక్కడ లేదన్నారు. రోజు రాకపోకలతో ప్రయాణికుల



ప్రాణాలతో చలగాటం ఆడుతున్నార న్నారు. ఇదే రహదారిపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు వెళుతు న్నారు తప్పా పట్టించుకోవడం లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులకు చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేదన్నారు. దుమ్ము దూలితో ప్రజలు గగ్గోలు పెడుతున్నా కనీసం కనికరం లేదన్నారు. ఇవే కాక మండలంలో సైతం రోడ్ల దుస్థితి కడు దయనీయంగా ఉందన్నారు. ఇప్పటి నుండి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ దశల వారి ఆందోళనలకు సిద్దంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్య క్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, కాంగ్రెష్ వర్కింగ్ ప్రెసిడెంట్లు, సర్పంచ్‌లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మాదారపు భాస్కర్, బద్రు, రమేష్, మాజీ ఎంపిటిసిలు ఆవుల రాములు, ఇంద్రసేనారెడ్డి, మైబు సింగ్ రాథోడ్, మోహన్ నాయక్, పొలెపెల్లి బిక్షపతి, జోరు వీరయ్య, పెరు మాండ్ల మల్లారెడ్డి, ఎడ్ల నారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అద్యక్షులు బండి హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, పులుచేరు రాజేందర్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్య కారణాలతో యువకుడి మృతి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**



స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామానికి చెందిన యాట రంజిత్ అనే యువ కుడు అనారోగ్య కారణాలతో ఆదివారం మృతిచెందాడు. ఈసందర్భంగా జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సర్పంచ్‌లఘోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి రంజిత్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చేపూరి ప్రభాకర్, బీఆర్ఎస్ గ్రామశాఖ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్, యాట వెంకటయ్య, చాతరబోయిన లక్ష్మీనారాయణ, అన్నెపు ఐలయ్య, సదానందం, యాకయ్య, చిన్న సదానందం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్ధిక సహాయం

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



మండలంలోని లక్ష్మీ పురం గ్రామంలో పది రోజుల క్రితం అనారో గ్యంతో మృతి చెందిన జిమ్మిడి సందీప్ కుటుం బానికి డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ రూ.5వేలు ఆర్ధిక సహాయం అందించారు. ఆదివారం లక్ష్మీపురం గ్రామానికి చేరుకున్న డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ కార్యకర్తలతో కాసేపు చర్చించారు. అనంతరం ఇటీవల గాయపడి మృతి చెందిన జిమ్మిడి సందీప్ కుటుంబానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్ధిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# విశ్వతేజానికి .. విజేతలు కండి..!



**-జిల్లా వాలీబాల్ క్రీడాకారులకు నగదు సహాయం -భూపతిపూరంలో జిల్లా క్రీడలు ఆడటం ఎంతో గొప్పది -అందరూ ఎదిగినప్పుడే గ్రామాల ప్రగతి సాధ్యం -ములుగు ఎమ్మెల్యే సీతక్క క్రీడాకారులకు అభినందనలు -తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్**

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

జిల్లా క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన ప్రతి ఒక్క క్రీడాకారుడు విశ్వతేజానికి ఎదిగి విజేతలు కావాలని తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొల్లు దేవేందర్ అన్నారు. చివరి రోజున భూపతిపురాన్ని సందర్శించారు. క్రీడాకారులు ఎంతో దూరం నుండి వచ్చారని ఓపికతో జిల్లా క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆదివాసీ యువకులు జాతీయ క్రీడల్లో పాల్గొని అంతర్జాతీయ స్థాయికి ఎదిగి ఆదర్శంగా నిలివాలన్నారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క జిల్లా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలిపినట్లు తెలిపారు అంతేకాకుండా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతిని అందజేసినట్లు తెలిపారు. ఆదివాసీ యువకులు మారుమూల గ్రామాల నుండి భూపతిపురంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడలకు రావడం నాలుగు రోజుల పాటు నిలకడగా గ్రామంలో ఉండి బహుమతిని గెలుచుకోవడం ఎంతో బాగుందని అన్నారు. తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా భూపతిపురం గ్రామస్తులు కూడా మాజీ సర్పంచ్ బడే రాంబాబు, తల్లడి లక్ష్మయ్య, తాటి మల్లయ్య, మైపతి అరుణ్‌కుమార్, యూత్ కమిటీ సభ్యులు 15 మంది యువకులు, స్నేహ బావాన్ని పెంపొందించుకునే విధంగా సేవలందించడం బాగుందని అన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా లైట్లను ఏర్పాటు చేయడం త్రాగునీటి సౌకర్యం కల్పించడం, ఉదయం సాయంత్రం భోజనం పెట్టడం, వాళ్ళ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డీ.ముజాఫర్‌హుస్సేన్, తాడ్వాయి సర్పంచ్ ఇర్పా సునీల్‌దొర, కామారం సర్పంచ్ రేగా కళ్యాణి, కాటాపురం మాజీ సర్పంచ్ ఎల్.నర్సయ్య, మాజీ ఎంపీటీసీ కోడి సతీష్, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్‌గౌడ్, పల్నాటి నరేష్, భూపతిపురం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఎంచుకున్న రంగంలో స్వశక్తితో ఎదగాలి

**ఎంపి మాలోతు కవిత**



**నెల్లికుదురు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూడకుండా, తాము ఎంచుకున్న రంగల్లో రంగంలో పట్టుదల కలిగి స్వశక్తితో ఎదుగి జీవితంలో ఆర్ధికంగా రాణించాలని మానుకోట ఎంపి మాలోతు కవిత అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి వాస్తవ్యుడు పెరుమాండ్ల శంకర్ ఏర్పాటు చేసుకున్న శివసాయి ఐరన్ అండ్ హార్డువేర్ షాపును స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరెడ్డి, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్‌తోపాటు పలువురితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ....ప్రతి వ్యక్తి జీవితంలో ఆర్ధికంగా ఎదుగాలంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా తనకు నచ్చిన వ్యాపార సముదాయంలో తనకున్న నైపుణ్యాలతో వినియోగదారులకు విశిష్ట సేవలందిస్తూ వ్యాపారాన్ని పెంచుకుంటూ జీవితంలో తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెన్నాకుల శ్రీనివాస్ పెరుమాండ్ల మల్లేషం, బొల్లు లింగమూర్తి, పెరుమాండ్ల శ్రీదర్, వెన్నం క్రాంతి కుమార్, తాళ్ళ శ్రీపాల్‌రెడ్డి, ఆదిరెడ్డి, సతీష్, పిట్టల యాకయ్య, రుద్రారపు రవి, తాళ్ళ యాకయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగితే బాధ్యులేవరూ..?

**అత్యంత ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్**

**బిల్లుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ మరమ్మతులపై లేదు**

**ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్న రైతులు**

**మల్హర్‌రావు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్లలోని ఎర్రమంటి బొందల సమీపంలోని రహదారి వెంట ఉన్న వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అత్యంత ప్రమాదకరంగా తక్కువ ఎత్తులో ఉండడంతో ఎప్పుడు ప్రమాదం జరిగి, పశువులు, మనుషులు ప్రమాదానికి గురయ్యే ప్రమాదం లేకపోలేదు. ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండడంతో అటువైపు మేతకు వెళ్లిన పశువులు తగిలి మృత్యువాత పడితే బాధ్యులేవరని పలువురు ప్రజలు సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ ఛార్జీల వసూళ్లలో ఉన్న శ్రద్ధ సౌకర్యాల కల్పనపై లేకపోవడం ఏమిటని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రధాన రహదారి పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రమాదం జరుగక ముందే మరమ్మతులు చేపట్టి చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని పలువురు రైతులు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాటారం వార్త

# పోలారంలో బిఆర్ఎస్ నాయకుల పరామర్శలు



మహాముత్తారం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురిని పరామర్శించి ఓదార్చారు. మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు పరామర్శించినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అంబాల రాంబాబు చేతికి ఇటీవలే గాయం కాగా వారిని, అనారోగ్యంతో బాధపడుతున్న పోలారం వార్డు సభ్యులు పంగ మమత, వేల్పుల సమ్మయ్యలతో పాటు కోళ్ల విజయ్, కొయ్యల సారక్కలను పరామర్శించి ఓదార్చారు. ఈపరామర్శలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, మాజీ జడ్పీటీసీ మందల రాజిరెడ్డి, ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ మెండ వెంకటస్వామి, మహాముత్తారం ఎంపిటీసీ శ్రీపతి సురేష్, మండల యూత్ అధ్యక్షుడు జాటోత్ జైపాల్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జాడీ రాజబాబు, పోలారం గ్రామశాఖ అధ్యక్షుడు ముక్కెర శ్రీకాంత్, వేల్పుల ప్రభాకర్, మధుకర్, సతీష్, రాజస్వామి, అర్జయ్య, మంద శ్రీను, రాజేష్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన చల్లా

మల్హర్‌రావు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



మడలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన దుంద్ర గట్టక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కాటారం ప్యాక్స్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో వారివెంట మండల యాదవ సంఘం అధ్యక్షులు బొంతల రాజు, నరేష్, ఐలయ్య, చిన్నమల్లు, కావటి కొమురయ్య, ఓదేలు, సమ్మయ్య, పోషయ్య, వెంకన్న, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో పాడి ఆవు మృతి

**-నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని వేడుకోలు**

మల్హర్‌రావు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన ఇందారపు మొగిలికి చెందిన పాడి ఆవు వడదెబ్బతో మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బాధిత రైతు ఇందారపు మొగిలి తెలిపిన వివరాల ప్రకారం..శనివారం ఉదయం మేతకు వెళ్లిన ఆవు సాయంత్రం పొద్దుపోయే వరకు ఇంటికి రాకపోవడంతో చుట్టూ పక్కల ఉన్న పంట పొలాల వైపు వెతుకగా గ్రామ శివారులో ఒకచోట వడదెబ్బతో మృతి చెంది ఉన్నట్లు తెలిపారు. పాలిచ్చే ఆవు మృతి చెందడంతో బాధిత రైతు కన్నీరు మున్నీరుగా విలపించాడు. మృతి చెందినా వు విలువ సుమారు రూ.50వేల వరకు ఉంటుందని, బాధిత రైతు తెలిపాడు. తమకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని, అధికారులను వేడుకుంటున్నారు.

## లక్ష్మీదేవర బోనాల పండుగలో పాల్గొన్న చల్లా దంపతులు

కాటారం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



మండలం లోని ధన్వాడ గ్రామంలో ప్రజలంతా ప్రతిష్ఠాత్మ కంగా కొలుచకునే లక్ష్మీదేవన బోనాల పండుగలో ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం ప్యాక్స్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి-సుజాత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

కాటారం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో ఇటీవలె మృతి చెందిన కుమ్మరి ఎర్రయ్య కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్‌లు ఆదివారం పరామర్శించారు. అధైర్యపడొద్దని, అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈపరామర్శల్లో వారితో పాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, యంపిటీసీ తోట జనార్దన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, నియోజకవర్గ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి రత్న సౌజన్య రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి తదితరులు ఉన్నారు.

## నేటి ప్రజావాణీ కార్యక్రమం రద్దు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

ప్రతి సోమవారం జిల్లాలో నిర్వహించే ప్రజావాణీ కార్యక్రమం నేడు అనివార్య కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున వివిధ సమస్యలపై వచ్చే ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించవలసిందిగా వారు సూచించారు.

## నిరుపేదల జీవితాలు బాగుపడాలంటే బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలి..

**-బిఆర్ఎస్ యూత్ డివిజన్ అధ్యక్షుడు భూపెల్లి రాజు**

**-బిఆర్ఎస్ మహిళా డివిజన్ ప్రధాన కార్యదర్శి రత్న సౌజన్య రెడ్డి**

**-గ్రామాల్లో ప్రజలతో కొనసాగుతున్న మాటముచ్చట కార్యక్రమం**

కాటారం, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండాలంటే బిఆర్ఎస్ పార్టీకి, పుట్ట మధు పట్టం కట్టాలని బిఆర్ఎస్ యూత్ డివిజన్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, బిఆర్ఎస్ మహిళా డివిజన్ ప్రధాన కార్యదర్శి రత్న సౌజన్య రెడ్డి అన్నారు. మండలంలోని మద్దిపల్లి, ప్రతాపగిరి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించి, గ్రామాల్లోని సమస్యలను అడిగి తెలుసుకుంటూ, బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల అవగాహన కల్పించారు. ఆడబిడ్డలంతా ఏకం కావాలని, రాజకాయిల్లో యువత ముందుకు రావాలని అన్నారు. గ్రామాల్లోని సమస్యలు పరిష్కారం దిశగా జడ్పీ ఛైర్మన్‌లు పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌ల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేట్లుగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.



# బోనమెత్తిన నాయకులగూడెం ప్రజలు

సుజాతనగర్, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:



మండలంలోని నాయకులగూడెంలో ఆదివారం బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపురవీధుల్లో డప్పు వాయిద్యాల నడుమ, ఎంతో భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకున్న మహిళలు ముత్యాలమ్మ అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. గ్రామంలో నాభిశిల ఏర్పాటు చేసి సంవత్సర కాలంగా ఎంతో భక్తిశ్రద్ధలతో పూజ నిర్వహిస్తున్నారు. నాభిశిల ఏర్పాటు చేసి సంవత్సరం కావడంతో గ్రామస్తులంతా నాభిశిల దగ్గర నుంచి బోనాలు ఎత్తుకొని ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించుకున్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తి పారవశ్యం వెల్లి విరిసింది. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకొని అమ్మ వారిని దర్శం చుకొని తీర్థప్రసాదాలు అందు కున్నారు. చల్లంగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు.

# నాయిని రాజేందర్‌పై అనుచిత వాఖ్యలు సరికావు

## -కాంగ్రెస్ నేత డా.రామకృష్ణ



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని జిల్లా ఎస్.సి డిపార్టుమెంట్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణరెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అనుబంధ సంఘాల అద్యక్షులు, కార్పొరేటర్లతో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాడిశెట్టి విద్యాసాగర్, వేముల శ్రీనివాస్, మాడి శెట్టి శివశంకర్, సోదా కిరణ్ మీరు చేసే పనులకు, కబ్జాలకు, వివిధ రకాల అన్యాయాలకు వేరే వారి మీద బురదజల్లడం ముఖ్యంగా మా జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి మీద అనుచిత వాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రజల సమస్యలు తీరుస్తాడని, అభివృద్ధి చేస్తాడని ప్రజలు మీ నాయకుడిని ఎంఎల్‌ఏగా గెలిపిస్తే మీ ఎంఎల్‌ఏ చూపసింది ఏంటి? భూకబ్జాలు, ప్రతి పనిలో పర్సంటేజీలు తీసుకుంటూ అభివృద్ధిని గాలికొదిలేసి, వచ్చిన అభివృద్ధి నిధులను ఖర్చు చేయకుండా నిస్సహాయ స్థితిలో ఉన్న మిమ్ములను నిలదీస్తే మా నాయకునిపై అవాకులు చవాకులు మాట్లాడుతారా? మీ నాయకుడు అన్ని విధాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేరుస్తే మేం కరపత్రాల్లో ముద్రించిన సమస్యలపై హామీలపై మాట్లాడడానికి మీ నాయకునికి భయమెందుకు వేస్తోంది? భూ కబ్జా కేసులో మొన్ననే కదా వేముల శ్రీనివాస్ నువ్వు ఖమ్మం జైలుకు వెళ్లి వచ్చింది. భూకబ్జా దారుడు నువ్వు కదా? సొంత పార్టీ నేతలైన మీరు భూకబ్జాలకు పాల్పడుతూ మా నాయకునిపై నిందలు వేస్తారా? మీరు చేస్తున్న అన్యాయాలు, భూకబ్జాలు ప్రజలకు తెలియాదా? సోదా కిరణ్ నువ్వునీ అన్యాయాల గురించి ప్రజలకు తెలియదా? సోదా కిరణ్ నువ్వు ఒక వ్యక్తిని ములుగు నుండి తీసుకొని వచ్చి హన్మకొండలో అతనిని చితకబాదితేనీ విషయంలో అప్పటి సిఐ దయాకర్ సర్పంచ్ అయిన విశయం నువ్వు మరిచ్చిపోయావా అన్నారు. అకారణంగా నీ విషయంలో అధికారిని బలిపశువును చేసిన సంగతి మర్చిపోయావా అన్నారు. మాజీ కార్పొరేటర్ శివశంకర్‌కి శాయంపేట కబ్జా రాజు అని పేరే ఉందన్నారు. మీరు భూకబ్జాలు చేసి, కేసుల్లో జైలుకు పోయిన వాళ్ల కబ్జా కేసులో విద్యాసాగర్ నీపై ఉన్న సీఐడీ కేసు మర్చిపోయావా అన్నారు. కబ్జాలు చేసింది మీరు, కేసుల్లో ఉన్నది మీపై జైలుకు పోయింది మీరు ప్రజలకు తెలియదా అన్నారు. మీరా మా మచ్చలేని జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డిపై అవాస్తవాలు మాట్లాడుతూ బురద జల్లుతున్నారన్నారు. ప్రతి సోమవారం పోలీస్ గ్రీవెన్ సెల్‌లో చూడండి 100లో 70 శాతం కంప్లైంట్లు బీఆర్ఎస్ నేతల కబ్జాలపైనే. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి తరపున నిలబడి అభ్యర్థికి 15వేల ఓట్లు వచ్చాయి. అదే నాయిని రాజేందర్‌రెడ్డి నిలబడితే మీ నాయకుడు ఓడిపోవడం ఖాయమన్నారు. మా నాయకుడు కబ్జా చేసిండు, ఇందిరమ్మ ఇండ్లలో అవినీతి జరిగింది అని అంటున్నారు. మరి మీరే కదా అధికారంలో ఉన్నారు. కేసులు పెట్టండి చార్జి షీట్ వేయండి విచారణ చేయండి దాంట్లో నిజానిజాలు తెలుస్తాయి కదా అన్నారు. ప్రజల్లో రోజు రోజుకు మీ నాయకుని గ్రాఫ్ పడిపోతుంది అనే ఉద్దేశంతో ప్రజలను మభ్య పెట్టడానికి భకబ్జా దారులతో ప్రెస్‌మీట్ పెట్టించి నాయిని రాజేందర్‌రెడ్డిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు. కలెక్షన్ కింగ్ అంటున్నారు, కలెక్షన్ కింగ్ అయితే నాయిని రాజేందర్‌రెడ్డి మీద మర్డర్ కేసు ఎందుకు పెట్టారన్నారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఉన్న నాయిని రాజేందర్‌రెడ్డికి నిందలా అని ప్రశ్నించారు. డివిజన్లో ఎవరిని ఎవరు తిరుగనియ్యరో ఎవరిని ఎవరు తరిమివేస్తారో మీరు మాకు చెప్పుడు కాదు. రాభోయే రోజుల్లో ప్రజలు చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, ఆల్ ఇండియా ఎస్సీ డిపార్టుమెంట్ కన్వీనర్ డా.పులి అనిల్‌కుమార్, ఐఎన్‌టియూసి చైర్మన్ కూర వెంకట్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, జిల్లా ఐటీ వింగ్ చైర్మన్ వింజమూరి లక్ష్మి ప్రసాద్, బొంత సారంగం, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లేడీస్ క్లబ్ సేవలు అభినందనీయం

## -మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్16:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అమ్మానాన్న వృద్ధాశ్రమానికి కూలర్ అందజేశారు. అనంతరం మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సుమారు 3లక్షల రూపాయలపై చిలుకు పలు రకాల సామాజిక కార్యక్రమాలకు ఖర్చు పెట్టారన్నారు. సింగరేణి లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. వృద్దులకు వేసవి దృష్ట్యా కూలర్ అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి బి.అనిత, సువర్ణ, కవిత, స్వర్ణ, శోభ, సరిత, అరుణ, ఫ్యానీ, లక్ష్మీ, సేవా సమితి సభ్యులు నాసర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# లారీల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

## -బీటీపీఎస్ సీఈకి వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త కర్నే రవి



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్16:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నుండి భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)కు వెళ్తున్న బొగ్గు లారీల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నే రవి ఆదివారం సీఈ బి.బిచ్చన్నను కలిసి వినతి పత్రం అందజేశారు. రాత్రింభవళ్లు బొగ్గు లారీలు ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్‌తో వెళ్తున్నాయని ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు, పశువులు ప్రణాలు పోయాయని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉద్యోగులు, ప్రజలు తిరిగే వేళల్లో బొగ్గు లారీలు నిలుపుదల చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు ఇదే విషయాన్ని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేద ముస్లిం మైనారిటీలకు రంజాన్ కింట్ అందించిన కార్పొరేటర్

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 29వ డివిజన్ రామన్నపేటలో నిరుద్యోగ ముస్లిం మైనారిటీలకు రంజాన్ కిట్‌ను మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని తారతమ్యాలకు అతీతంగా ప్రతి ఒక్కరు రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి పండుగను జరుపుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు ఓరుగంటి పూర్ణ, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి, పార్లమెంటరీ మీడియా ఇంచార్జి మహ్మద్ ముస్తాక్‌నేహాల్, హన్మకొండ జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు కేతిడి దీపక్‌రెడ్డిలు సహకరించగా కార్పొరేటర్ జగన్ చేతుల మీదుగా రామన్నపేటకు సంబంధించిన నిరుపేద మైనార్టీ కుటుంబాలకు రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉనిత నిత్యవసర సరుకులు పంపిణి చేశారు. అలాగే డివిజన్లో ఉన్న నిరుపేద మైనార్టీ కుటుంబాలకు అండగా నిలిచిన నే హాల్‌ని దీపక్‌రెడ్డి సతీష్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ పక్షాన శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శిరబోయిన సతీషన, డివిజన్ మైనార్టీ సెల్ నాయకులు ఎస్కేడ రఫిక్, ఎండి హాలీంబాయ్, ఎస్డీ మోసిన్, ఎండి. అత్తర్‌సలీం, గ్రేటర్ సిటీ కాంగ్రెస్ కార్యదర్శి గొర్రె మహేష్, 29వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సౌరవ్‌కుమార్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుండా కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# నంది అవార్డు గ్రహితను సన్మానించిన ఎంపిపి

రాయపర్తి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



మండలంలోని పెరికేడ్ గ్రామానికి ఎందిన తాటికాయల శ్రీనివాస్ ఇటీవల ఉద్యమ కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి నంది అవార్డు అందుకున్నాడు. ఆదివారం కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసిన నంది అవార్డు గ్రహిత శ్రీనివాస్ దంపుతులను ఎంపిపి జినుగు అనిమిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజాబాబు, ఎంపిటిసి బండి అనూషరాజాబాబు, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి అంజద్‌పాషా, గ్రామ వార్డు మెంబర్లు బందు రామరాజు, వంగాల కృష్ణమూర్తి, కుటుంబ సభ్యులు తాటికాయల కృష్ణ, మల్లయ్య, గిరీష్, లత, లలిత, హెబ్రీ, తాటికాయల వెంకటయ్య, యాకమ్మ, తాటికాయల శ్రీనివాస్, రజిత, నదీప్, గణప్త్రి, చిన్నపాక ఉప్పలయ్య, మందుల రవీందర్, యుగేందర్, కొంద్ర రాము, సరిత, మందుల బుచ్చమ్మ, చిన్నపాక ఎల్లమ్మ, సుభద్ర, మంజుల, సంకినేని సూరయ్య, రంజిత, తదితరులు పాల్గొన్నారు.

# బేకరీ, స్వీట్ షాపు ప్రారంభించిన లక్ష్మీనారాయణ

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్16:

మణుగూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మౌనికా బేకరీ అండ్ స్వీట్ షాప్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్, వేణు రెస్టారెంట్స్ అధినేత లక్కం లక్ష్మీనారాయణ ప్రారంభించారు. కొత్తగా షాపు ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన పదార్థాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ స్వీట్స్ రంగారావు, సీహెచ్ బాలు, కూన నాగరవీంద్రారెడ్డి, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర యుద్ధాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

ఉత్తర యుద్ధాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. నర్సంపేట మున్సిపల్ పరిధిలో నివసిస్తున్న పేద ప్రజలకు కూడా ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆదివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని నర్సంపేట నియోజకవర్గంలో గత కొద్దిరోజులు నుండి నిర్విరామంగా కొనసాగుతున్న ఉత్తర యుద్ధం కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. అందులో భాగంగా నర్సంపేట మున్సిపల్ పరిధిలో గల ద్వారకాపేట 6,7 వార్డులు మరియు సర్వాపురం 4,5 వార్డులు, కమలాపురం 2వ వార్డుల్లో నివసిస్తున్న వ్యవసాయ కూలీలకు కూడా ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలని పట్టణ ప్రజలచే పోస్టల్ కార్డు ద్వారా నరేంద్ర మోడీకి సందేశాన్ని పంపి నిరసన వ్యక్తం చేసే కార్యక్రమం ఉత్తర యుద్ధాన్ని ఆదివారం మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని పేద ప్రజలు కూడా ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి పొందే విధంగా వారికి వీలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. నర్సంపేట మున్సిపాలిటీలో ఎక్కువమంది నిరుపేదలు నివసిస్తున్నారు. వారికి రోజువారి కూలీ దొరకక ఉపాధి లేక ఆర్థికంగా చితికిపోయి వ్యవసాయ కూలీలుగా మారి ఇతర గ్రామాలకు పనులకు పోతున్నారు. గతంలో నర్సంపేట మున్సిపాలిటీగా ఏర్పడక ముందు ద్వారకాపేట, సర్వాపురం, కమలాపురం మరియు నర్సంపేట పట్టణంలో ఉపాధి హామీ పని ఉండేదని అన్నారు. తద్వారా వారు ఉపాధి పొంది జీవనం కొనసాగించేవారు ఇప్పుడు దేశవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో ఉపాధి హామీ పనిని తీసివేయడం జరిగిందన్నారు. దీనితో నిరుపేదలు ఆర్థికంగా ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారు, కావున ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీ పరిధిలో ప్రవేశపెట్టాలని అన్నారు. ఉపాధి హామీ కూలీ రేట్లు పెంచాలి, పని



ప్రదేశాల్లో కనీస మౌలిక సదుపాయాలను అందించాలన్నారు. నర్సంపేట మున్సిపాలిటీలో సన్న చిన్న కారు రైతులు ఎక్కువగా ఉన్నారు కాబట్టి ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయడం వల్ల రైతులకు, కూలీలకు గిట్టుబాటు అవుతుంది. పంట స్థాయిని బట్టి ఎకరానికి కూలి మస్టర్లో 100 పని దినాలు ఉండేవిధంగా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి ఈ బడ్జెట్‌లో రూ. 30 వేల కోట్లు నిధులు తగ్గించడంతో ఉపాధి కూలీ పని దినాలు తగ్గుతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్రానికి పంపి 5 ఏళ్ళు అయ్యింది. దీనిని అమలు చేయాలన్నారు. పట్టణ పరిధిలో కూడా ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి వ్యవసాయ కూలీలకు ఆర్థికంగా చేయూత కల్పించి, వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, క్లస్టర్స్, మున్సిపల్ పరిధిలో గల వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వారం రోజుల్లో పంట నష్టపరిహారం

**నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

గత నెలలో కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతులకు వారం రోజుల్లో ఇన్‌పుట్ సబ్సిడి పంపిణి చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెలలో నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా సంబవించిన వడగండ్ల వానకు పంటలు నష్టపోవడంతో ముఖ్యమంత్రి కేసిఆర్ తీవ్ర జ్వరాలన్ని సైతం లెక్కచేయకుండా పంటలను పరిశీలించి ఎకరానికి రూపాయలు పది వేలు పంట నష్టపరిహారం ప్రకటించారన్నారు. దీంతో సంబందిత వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నష్టపరిహారంప నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్లకు పంపామన్నారు. వారం రోజుల్లో పంట నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. నర్సంపేట మండలంలో



5800 మంది రైతులు 5300 ఎకరాలు నష్టపోయారని దుగ్గొండి మండలంలో 8374 మంది రైతులు 10292 ఎకరాల్లో, చెన్నారావుపేట మండలంలో 5329మంది రైతులు 5604 ఎకరాలు, ఖానాపురం మండలం 4332 మంది రైతులు 6453 ఎకరాలు, నల్లబెల్లి మండలం 3049 మంది రైతులు 3505 ఎకరాలు, నెక్కొండ మండలం 6205 మంది రైతులు 6260 ఎకరాలు పంట నష్టపోయారన్నారు. మొత్తం డివిజన్లో అన్ని పంటలు కలుపుకొని 32649మంది రైతులు 37498 ఎకరాలు పంట నష్టపోవడం జరిగిందన్నారు. 222 జనవరిలో నష్టపోయిన రైతులకు చెక్కుల పంపిణి 50 శాతం పూర్తియిందని మిగతా రైతులకు చెక్కుల పంపిణి చేస్తామన్నారు. రైతులను ఆదుకోవడానికి ఉపాధిహామి పథకాన్ని వ్యవసాయానికి అనుసందానం చేయాలని అసెంబ్లీ సాక్షిగా తీర్మాణం చేసి కేంద్రానికి పంపి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా పంట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం 50 శాతం వరకు పని దినాలు తగ్గించం వల్ల కూలీలు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంపై ఉత్తర యుద్ధం ప్రకటించామని ప్రజలందరి మద్దతుతో ఉత్తర యుద్ధం కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ జెఎసి రాష్ట్ర చైర్మన్ లింగయ్య, కో చైర్మన్లు వెంకట్రామరెడ్డి, మోహన్‌రావు, రాజు, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా అధ్యక్షుడు స్వామి చౌహాన్, డివిజన్లోని ఆరు మండలాల డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పెద్ది కృషితోనే గ్రామాల అభివృద్ధి

**నల్లబెల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితోనే అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నాయని నాగరాజుపల్లి సర్పంచ్ గోనె శ్రీదేవి పేర్కొన్నారు. ఆదివారం నాగరాజుపల్లి పరిధిలోని ఒల్లో నర్సయ్యాపల్లిలో ఇటీవల మంజూరి అయిన సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాలలో అంతర్గత రోడ్లను నిర్మించేందుకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషి చేస్తున్నాడని గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామాలలోని అభివృద్ధి పనులు త్వరితగతిన కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. గ్రామానికి సీసీ రోడ్డు మంజూరి చేసిన ఎమ్మెల్యే పెద్దికి తమ గ్రామ పంచాయతీ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి



గందె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, ఉపసర్పంచ్ వల్లె పర్వతాలు, వార్డు సభ్యులు కదురు మోహన్, చెంచు దేవి, మద్దిమేడారం జాతర చైర్మన్ చిట్యాల సీతారాంరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## చిన్నారిని ఆశీర్వదించిన దొంతి



**నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

మండలంలోని లక్నెపల్లి గ్రామంలో మునిగాల సంపూర్ణ- అనిల్‌గౌడ్ దంపతుల కూతుర్లు సాయికీర్తన- సాయిప్రసన్నల నూతన వస్త్రాలంకరణకు మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ పార్టీ అధ్యక్షునిగా సంతోష్

**నల్లబెల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**



నల్లబెల్లి మండలం బోల్లోనిపల్లి గ్రామశాఖ, బోల్లోనిపల్లి కాంగ్రెస్ కమిటి గ్రామ శాఖ అధ్యక్షునిగా సిద్ద సంతోష్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బోల్లోనిపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా పార్టీ మండల అధ్యఒఉడు చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా బోల్లోనిపల్లి నూతన కమిటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధ్యక్షునిగా సంతోష్, ప్రధాన కార్యదర్శిగా బోల్ల సర్వేశం, గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా పొలుదాసరి రాము, ప్రధాన కార్యదర్శిగా శివ, బీసీ సెల్ అధ్యక్షులుగా సురేందర్, కార్యదర్శిగా శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, సంపత్‌రెడ్డి, రాంమూర్తి, చరణ్‌సింగ్, జిల్ల మునేందర్, భద్రయ్య, శంకరయ్య, గ్రామ శాఖ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం చాలా గొప్పది

**దుగ్గొండి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**



ఆపదలో ఉన్న వారిని దరిచేర్చుకొని ఆదుకోవడం చాలా గొప్పదని బిజెపి రాష్ట్ర నాయకులు ఈజెఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్రబెల్లి మదన్మోహన్‌రావు అన్నారు. మండల కేంద్రంలో ఇజెఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆశా కార్యకర్తలకు పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తున్నారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు కరోనా సమయంలో ఎన్నో సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్ల రామలింగం, ఏరుకొండ కర్ణాకర్‌గౌడ్, మాచర్ల రమేష్, కుక్కల రాజు, సీతారాములు, రమేష్, కక్కెర్ల శ్రీను, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ పాఠశాల రంగుల పొదరిల్లు

- ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల
- విద్యార్థుల జీవితాల్లో జాతీయ భావాన్ని
- పెంపొందిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులకు
- వినూత్న రీతిలో విద్యాబోధన, గ్రామస్తుల విరాళం
- రూ.15 వేలు, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ విరాళం రూ.10 వేలు



**వెంకటాపూర్, 16, ప్రభాతవార్త**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రంగుల పొదరిల్లుగా మారింది. ఉపాధ్యాయుల నిబద్ధతతో కూడిన బోధనతో విద్యార్థుల జీవితాల్లో ఎ ె ల ం గ ్ ం ల ం నిండుతున్నాయి. విద్యార్థుల బోధనలో ఉపాధ్యాయులు కేవలం సిలబస్ కే పరిమితం కాకుండా, విద్యార్థులకు విలువలతో కూడిన బోధన చేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారు. నైతిక విలువలు, క్రమశిక్షణ, ధైర్యం, అంకిత భావం, నిజాయితీ, నిబద్ధత తదితర అంశాలను విద్యార్థుల్లో నింపుతూ జిల్లాలోనే ముందు వరుసలో ఉంది. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు రూ. 15 వేలు విరాళం ఇవ్వగా, ఉపాధ్యాయుడు బోల్లకొండ శ్రీనివాస్ రూ. 10 వేలు తమ స్వంత డబ్బు వెచ్చించి పాఠశాలను రంగుల హరివిల్లుగా తీర్చిదిద్దారు. పాఠశాలలో విద్యార్థులు కూర్చోవడానికి 40 డ్యుయల్ బెంచీలు, విద్యార్థులకు యూనిఫాం, పాఠశాల ప్రాంగణం ఆహ్లాదకరంగా ఉండి మధ్యాహ్న భోజనం తరువాత పిల్లలు చేతులు కడుక్కునేందుకు అధునాతన సౌకర్యాలు, విద్యార్థినీ విద్యార్థులకు టాయిలెట్స్ వేర్వేరుగా మన ఊరు-మన బడి క్రింద ఏర్పాటు చేశారు. విదా ్యర్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందించేందుకు పాఠశాల ప్రవేశంలో ప్రహారీ గోడకు రెండు వైపుల జాతీయ నాయకుల చిత్రపటాలను వేయించడం జరిగింది. స్థానిక సర్పంచ్ శనిగరపు రమ రమేష్, ఎస్ఎంసి చైర్మన్ సామల సుహాసిని ఆధ్వర్యంలో గ్రామంలోని విద్యావంతులు, యువజన సంఘాల సభ్యుల సహకారంతో రూ. 15 వేలు విరాళాలు సేకరించి పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తున్నారు. అలాగే పాఠశాల అభివృద్ధికి కావాల్సి మరికొన్ని నిధులు రూ. 10 వేలు పాఠశాలలో గత 7 సంవత్సరాలుగా ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్న బోల్లకొండ శ్రీనివాస్ సమకూర్చారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న 40 మంది విద్యార్థులకు తన స్వంత డబ్బులు రూ. 4 వేలు వెచ్చించి జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని చేతుల మీదుగా టై, బెల్టులు, బ్యాడ్జెస్, పెన్నులు, నోటు పుస్తకాలు అందజేశారు. బోల్లకొండ శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తించిన జిల్లా విద్యాశాఖ అతనికి సెప్టెంబర్ 5, 2022 న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందించి సత్కరించారు. ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తో పాటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీలు సునంద, ప్రణీతలు విద్యార్థుల్లో సుస్థిర లక్ష్యాలు 17 సాధించే దిశగా వినూత్న రీతిలో బోధన చేస్తూ అటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఇటు అధికారుల మన్ననలు పొందుతున్నారు.

# ఉద్యోగుల భద్రత ప్రభుత్వాలదే బాధ్యత

•సిపిఎస్ రద్దు అనివార్యం •పెన్షన్ బిక్ష కాదు,ఉద్యోగుల హక్కు •టిఎస్‌సిపిఎస్ఈయు ఆధ్వర్యంలో •ఉద్యోగుల పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ •జిల్లా అధ్యక్ష కార్యదర్శి రవికాంత్, మంకిడి రవి




**ములుగు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :**

ఉద్యోగుల భద్రత ప్రభుత్వాల దేనని టిఎస్‌సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అన్నవరం రవికాంత్, మంకిడి రవిలు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో పెన్షన్ కాని ్స్టట్యూషనల మార్చ్ ఆదివారం నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించి వక్తలు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ ఉద్యోగుల భద్రత ప్రభుత్వాలదే నని, బాధ్యతల నుంచి తప్పించుకోవడం కుదరదని అన్నారు. పెన్షన్ బిక్ష కాదని, ఉద్యోగుల హక్కని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసి జిల్లా కన్వీనర్ మడుగురి నాగేశ్వర్ రావు, టిడబ్ల్యూటియు రాష్ట్ర అధ్యక్షులు పొదెం కృష్ణ ప్రసాద్, పీఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల ్లగట్టు సంజీవ, డిటిఎఫ్ జిలా ్ల ప్రధాన కార్యదర్శి రేగ నరేంద్ర కుమార్, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, టిటియు జిల్లా అధ్యక్షులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, ఆర్‌యుపిపిఎస్ జనరల్ సెక్రటరీ జెట్టి సుభాష్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కీర్మాణి, ఉద్యోగుల సంఘ నాయకులు అన్నరం వెంకటేశ్వర్లు, స్వప్న, టిఈఎ నాయకులు కలాలి మొగిలి, బోడ కుమార్, వనజ, సిపిఎస్ ఉద్యోగ సంఘ నాయకులు వినాయక్, నరేష్, బిక్షపతి, మహిపవన్, అనసూర్య, రేణుక, సూరయ్య, స్వరూప, నరహరి, పీఆర్టీయు ములుగు, వెంకటాపూర్ మండల అధ్యక్షులు కంచు ప్రభాకర్, కోకిల శ్రీరంగం, ఏటిపిఎ జిల్లా కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, టిపిటిఎఫ్ మండల కార్యదర్శి మంకిడి శ్రీనివాస్, అగ్రికల్చర్ సంఘం నాయకులు గోపాల్ రావు, రవి కుమార్, ఉద్యోగ ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సెలవు రోజున మిర్చి కోతకు వెళ్ళిన సబ్ రిజిస్టార్ తస్లీమా మహ్మద్

**ములుగు రూరల్, ప్రభాతవార్త :**

ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ రైతు కూలీ అవతారమెత్తారు. ఎప్పటిలాగే ఆదివారం సెలవు రోజున ములుగు మండలం మదనపల్లి గ్రామంలో మిరుప తోటలో కూలీ పనులకు తస్లీమా వెళ్ళారు. మాజీ మంత్రి పోరిక జగన్నాయక్ కుమారుడు ఉత్తమ్ కుమార్, అర్పిత దంపతుల మిరుప తోటలో కూలీలతో కలిసి ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు మిర్చి కోశారు. మహిళ కూలీలతో కలిసి అన్నం తిన్నారు. పనిచేసినందుకు గాను రూ.200లు కూలీ డబ్బులు తీసుకున్నారు. వాటికి మరింత కలిపి నిరుపేద మహిళా కూలీకి అందించారు. విశ్వమంతటి జీవరాశికి అన్నం పెట్టడం కోసం విరామం ఎరుగని జీవతం రైతన్నదని తస్లీమా అన్నారు. రైతు జీవితం గడపడం గొప్ప వరమని అన్నారు. కూలీలతో మమేకమై పనిచేసేందుకు తోట యజమానితో పాటు మహిళ కూలీలు అనందం వ్యక్తం చేశారు.



ములుగు వార్త

## ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### -ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి.సదానంద గౌడ్



**ములుగు రూరల్, ప్రభాతవార్త :**

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఫ్రెండ్లీ ప్రభుత్వం అని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని రాష్ట్ర అద్యక్షులు సదానందగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవన్‌లో జిల్లా అధ్యక్షులు ఏళ్ళ మధుసూదన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కేవలం కొంతమంది సంఘ నాయకులను తన గుప్పిట్లో పెట్టుకుని లక్షలమంది ఉపాధ్యాయ ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్నారని, కేవలం మాటలకే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా కొత్తగా సమస్యలు సృష్టించి సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న తరుణంలో మరో కొత్త సమస్యగా సమస్య పరిష్కారాన్ని దారిమల్లిస్తున్నారని తెలిపారు. గత ఆర్థిఖ సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులను ఉపాధ్యాయ, ఉద్యోగులకు మంజూరు చేయాలని కోరారు. గత పీఆర్సీలో ఉపాధ్యాయ, ఉద్యోగులకు జరిగిన నష్టాన్ని నివారిస్తూ ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే జూలై నెల నుండి రావాల్సిన నూతన వేతనాలకు కమిటీని వెంటనే నియమించాలని కోరారు. ఇంటీరియల్ రిలీఫ్ ప్రకటించి అమలు చేయాలని, గిరిజన శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న అనేక రకాల పాఠశాలలో కొన్ని సంవత్సరాలుగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి సోలం కృష్ణయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బానోత్ విజయ్, ఉపాధ్యక్షులు లలిత, కసంసింగ్ జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు అజ్మీర దశరథ్, దాసరి రామ్మూర్తి, లకావత్ శ్రీనివాస్‌నాయక్, లవనిత, సల్లూరి రమేష్, బత్తుల సతీష్, మంచర్ల టవి వీరభద్రం, వాంకుడోత్ రాంబాబు, సురేష్, అపడ రాజేందర్, రామారావు, సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

**విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా బోధన**
**పాఠశాల ఉపాధ్యాయుడు బోల్లకొండ శ్రీనివాస్**

నిరుపేద విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా బోధన చేస్తున్నామని పాఠశాల ఉపాధ్యాయుడు బోల్లకొండ శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులు నిరుపేదలని, గ్రామస్థులు, అధికారుల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ నిధులతో విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కలి ్పంచి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతామని ఆయన పేర్కొన్నారు.

## నేడు పంటనష్టం చెక్కుల పంపిణి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

పంట నష్టం చెక్కుల పంపిణి నేడు మండలంలో చేపడుతున్నట్లు మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వానతో పలు గ్రామాల్లో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారు. ఈ మేరకు మండలంలోని చెన్నారావుపేట ఉప్పరపల్లి క్లస్టర్ల పరిధిలో నష్టపరిహారం చెక్కుల పంపిణి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా వస్తున్నందున రైతులు సకాలంలో హాజరుకావాలన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

## - పోరాటానికి సిద్ధమని హెచ్చరిక



జనగామ టౌన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : నూతన పెన్షన్ విధానానిన వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీఎస్‌సీపీఎస్ ఈయు అధ్యక్షుడు కాకాని లక్ష్మణమూర్తి అన్నారు. సీపీఎస్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ 2004 సంవత్సరం తరువాత ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన పెన్షన్ స్కీం ప్రభుత్వ ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని ఆదివారం అధికసంఖ్యలో ఉద్యోగ ఉపాధ్యాయులు నెహ్రూపార్కు నుంచి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు టీఎస్‌సీపీఎస్ ఈయు ఆధ్వర్యంలో సీపీఎస్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ ఈయు అధ్యక్షుడు కాకాని లక్ష్మణమూర్తి మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానానిన వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్దమైన తమ హక్కు పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించే వరకు ఎంతవరకైనా పోరాటానికి సిద్ధమన్నారు. ఉద్యోగుల సొమ్మును ప్రభుత్వం చెల్లించే సొమ్మును కార్పోరేట్ పెట్టుబడిదారుల వ్యవస్థలో స్టాక్ మార్కెట్ వ్యవస్థలోపెట్టి ఉద్యోగుల నెత్తిన శఠగోపం పెట్టిందన్నారు. ఆర్టికల్ 309ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పెన్షన్ అనేది రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తుందని సీపీఎస్‌కు ఆధారభూతమైనటువంటి పీఎఫ్ ఆర్‌డీఏతో ఒప్పందం చేసుకున్నాయన్నారు. ఈ ఒప్పందాన్ని రద్దు చేసినట్లయితే సీపీఎస్ సమూలంగా రద్దు అవుతుందని తెలిపారు. జనగామ జిల్లా ఆర్‌ఎంఓ డాక్టర్ మహేష్ మాట్లాడుతూ న్యూ పెన్షన్ స్కీం వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, పెన్షన్ 500 నుంచి 2వేల వరకు కూడా రావడం లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేసి కూడా ఉద్యోగ విరమణ చేసిన తరువాత కూలీ పనులకు వెల్లడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి విరమణ చేసిన తరువాత వృద్ధాప్య పెన్షన్ అంతా కూడా పెన్షన్ రావడం లేదన్నారు. ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టాలని కోరారు. వృద్ధాప్యంలో మనకోసం మన కుటుంబ ఆసరాకోసం పాత పెన్షన్ పునరుద్దరించే వరకు ఉద్యమం చేయాలని అన్నారు. పెన్షన్ అనేది ఉద్యోగి సుదీర్ఘకాలం పనిచేసినందువల్ల ఇచ్చే పరిహారం మాత్రమే కాదని, అందులో ఉద్యోగి సామాజిక ఆర్థిక ప్రయోజనాలు దాగి ఉన్నాయనే విషయాన్ని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని, తీర్పును కూడా పట్టించుకోకుండా శాపంగా పరిణమించే మార్కెట్‌ఆధారిత పెన్షన్ అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా న్యూపెన్షన్ స్కీం రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి వలిపాషా, కోశాధికారి సునీల్‌కుమార్, టీవీవీపీజీడీఏ ఇన్‌చార్జి ఆర్‌ఎంవో డాక్టర్ శంకర్, డాక్టర్ విద్యావతి, డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్ స్వప్న, టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖరనరావు, టీపీటీఎఫ్ అధ్యక్షులు బి.లక్ష్మయ్య, ఎన్‌ఎన్.రాజు, బీసీటీఎ జిల్లా కార్యదర్శి అంజయ్య, పాక నరేందర్, గాదర్ల కుమారస్వామి, సత్యం, యాకూబ్‌పాషా, టీచర్ సోషల్ ఫోరం అధ్యక్షుడు మండల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



లింగాలఘణపురం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : సికింద్రాబాద్ మాజీ ఎంపీ వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి మాజీ మంత్రి అంజన్‌కుమార్ యాదవ్, జిల్లానాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, అల్లం ప్రదీప్‌రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ సాంస్కృతిక సేవా జిల్లా అధ్యక్షులు బోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో లింగాలఘణపురం మండలం నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ గైని ప్రవీణ్ మరి కొంతమంది బీఆర్ఎస నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గైని అబ్బయ్య, ఆకుల విజయ్, గైని అంజనేయులు, మంతెన కృష్ణ, గుగ్గిళ్ల ప్రభాకర్, చిరుపాటి కుమార్, తూర్పాటి ఉప్పలయ్య, భాస్కర్, ఆకుల సాయి, ప్రసాద్, కోల నవీన్, తేరాల శ్రీకాంత్, గోగు భాస్కర్, వడ్లకొండ శ్రీధర్, సముద్రాల శ్రీధర్, గైని నవీన్, మైల రాజు, గైని శ్రావణ్, మైల సతీష్; గుగ్గిళ్ల సాగర్, గుగ్గిళ్ల నాగరాజు, సంకీర్త్, ఉదయ్, దయాకర్, పన్నీరు అరుణ్, వడ్లకొండ అఖిల్, సురుగురు ప్రవీణ్, అబ్బాస్, బోడ వేణు, సందీప్, మందుగుల సుమంత తోపాటు వందమంది యువకులు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కార్యక్రమంలో నేలపోగుల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోపుర నిర్మాణానికి 2.50లక్షల విరాళం అందించిన బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్



దేవరుప్పుల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన గౌడకులస్తులు హైదరాబాద్‌లోని శ్రీకాంత్‌గౌడ్ తన స్వగృహంలో ఆదివారం కలిసి గ్రామంలోని కంఠమహేశ్వరస్వామి గోపుర నిర్మాణానికి సహాయ సహకారం అందించాలని కోరగా వెంటనే స్పందించిన యువనాయకుడు శ్రీకాంత్‌గౌడ్ గోపుర నిర్మాణం ఖర్చుకు రూ.2.50లక్షలు విరాళం అందచేశారు. ఈసందర్భంగా దేవరుప్పుల గ్రామ గౌడ కులస్తుల తరుపున శ్రీకాంత్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, పాలకుర్తి దేవస్థాన కమిటీ డైరెక్టర్ తీగల సత్తయ్య, జిల్లా గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, కారుపోతుల యాదగిరి, శ్రీనివాస్, నాగరాజు తదిరులు పాల్గొన్నారు.

## ఇండేన్ గ్యాస్‌సేవలు మరింత అభివృద్ధి చెందాలి



పాలకుర్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : మండలంలో ఇండియన్ గ్యాస్ సేవలు మరింత విస్తరించాలని పలువురు అన్నారు. ఇండేన్ గ్యాస్ ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఇండేన్ గ్యాస్ ప్రొప్రయిటర్ బుర్ర కుమార్ పలువురును శాలువాతో సన్మానించి కేక్ కట్‌చేయడం జరిగింది. పాలకుర్తి ప్రాంత వాసులకు తక్షణమే గ్యాస్‌ను అందిస్తున్న కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బండి సోమయ్య, మూల వెంకటేశ్వరు, పొడిశెట్టి వెంకన్న, సోం నారాయణ, దామోదర్, కోల లక్ష్మణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## మారపాక రవికి చికిత్స చేసిన ఎమ్మెల్యే



స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : జనగామ జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మారపాక రవి అస్వస్థతకు గురై హన్మకొండలోని రాజయ్య మల్టీస్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య రవికి వైద్య పరీక్షలు చేసి చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో జనగామ జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నాగపురి కిరణ్ ఆర్థికసాయం



బచ్చన్నపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త : మండల బసిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన నిరుపేద ముదిరాజ్ కులానికి చెందిన కుక్కసావు అంజయ్య హార్వెస్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. డ్రైవర్‌గా పని నిమిత్తం ఖమ్మంలో పనిచేస్తుండగా స్నానం కోసమని కెనాల్‌లో దిగి ప్రమాదవశాత్తు కిందపడి తలకు తీవ్రగాయం కావడంతో మరణించారు. ఇట్టి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వారి గ్రామానికివెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. భవిష్యత్‌లో కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరుశరాములు గ్రామశాఖ అధ్యక్షుడు మహేష్, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్, గార్లపాటి బాల్‌రెడ్డి, పంజాల రాజు, శ్రీనివాస్, పుప్పాల గణేష్, రాజు, సందీప్, గణేష్, శివ, పూర్ణచందర్, చందు, నరసింహులు, ఉదయ్, బాబు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో ఘనంగా ఇఫ్తార్ విందు



చెన్నారావుపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త మండలంలో ఇఫ్తార్ విందు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక పాతముగ్ధుంపురంలోని మజీద్‌లో మహ్మదీయ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్‌విందు నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్‌ఐ మహేందర్ ముస్లిం సోదరులతో కలిసి నమాజులో పాల్గొన్నారు. రంజాన్ మత సమరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సదర్ షేక్ యాకుబ్‌పాషా, ఎండి. అయూం, గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి. రఫి, మండల కోఆప్షన్ ఎంఎ. గఫర్, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల యువనాయకుడు కంది కృష్ణచైతన్య, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బషీర్, వలీ, యాకుబ్, జాను, కరీం, హైదర్, ఇజాజ్ పాల్గొన్నారు.

# కాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా సార్లరాజు

**వరంగల్ క్రైం ప్రభాతవార్త ఎఫ్రిల్ 16:**



కాజీపేట్ సర్కిల్ నూతన ఇన్స్పెక్టర్‌గా సార్ల రాజు ఆదివారం భాద్యతలు స్వీకరించారు. వి.ఆర్ నుండి కాజీపేట ఇన్స్పెక్టర్‌గా ట్రాన్స్ ఫర్ చేస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి.రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కాజీపేట స్టేషన్‌కు పోస్టింగ్ అలార్ట్ చేసిన వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి.రంగనాథ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. గతంలో వి.ఆర్ కంటె ముందు కమీషనరేట్ పరిధిలో విధులు నర్వహించిన అనుభవవం ఉందని నగరం పై కొంత మేరకు అవగాహన ఉందని స్థానిక సమప్యలతో పాటు వ్యక్తులపై పట్టు సాధించుకుని సమన్యాయం చేయడానికి కృషి చేస్తానని ఈ సందర్బంగా తెలిపారు.

# కాన్స్టిట్యూషనల్ బైక్‌ర్యాలీ విజయవంతం

**టీఎంఈడబ్ల్యూఏ, సిపిఎస్ ఉద్యోగ సిబ్బందికి ధన్యవాదాలు**

**ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ హరికుమమార్ దొడ్డిపాటి**



**వరంగల్ ప్రభాతవార్త ఎఫ్రిల్ 16:**

కాన్సీ ట్యూషనల్ బైక్‌ర్యాలీ, పాదయాత్ర విజయవంతం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా డిపార్ట్మెంట్ ఫోరం కన్వీనర్ హరికుమార్ దొడ్డిపాటి తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని పారదోలి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి చేపట్టిన కాన్సీ ట్యూషనల్ బైక్‌ర్యాలీ, పాదయాత్రలో పాల్గోన్న మున్సి పల్ జేఏసీ నాయకులు, టిఎంఈడబ్ల్యూఏ నాయకులు, మునిసిపల్ సిపిఎస్ సోదర, సోదరీమణులు, సిబ్బదికి ఉద్యోగ వర్గాలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు. సి.పి.ఎస్.అమలు వల్ల భవిఫ్యత్తులో సాధారణ పెన్షన్ పొందే సగటు పౌరుడు సాధించే కనీస పెన్షన్ పొందలేరని, సుదీర్ఘ కాలం సేవలు అందించిన ఉద్యోగి పదవి విరమణ అనంతరం దుర్భర జీవితం గడపాల్సి వస్తున్నదని హెచ్చరించారు. జిల్లాల వ్యాప్తంగా మున్సి పల్ సిబ్బందిదే సింహభాగ స్వామ్యమని, ఇదే క్రమంలో మున్సి పల్ సిపిఎస్ ఉద్యోగ సిబ్బంది పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్లొని సత్తా చాటాడం మన ఐక్యత కు నిదర్శనం అన్నారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గౌరి శంకర్, ధర్మరాజు, రాజారాపు భాస్కర్, విబోట్ట రమేష్, రావుల ఆనంద్, బఫీర్, సోహెల్, చీకటి గిరి, ప్రకాష్, సుష్మిత, మహేశ్వరి, రెడ్డి రజిత, చందన, రజినీ, హేమలత, సుష్మిత నవనీత్, రాజమౌళి, మహేష్, భరత్, మల్లికార్జున్ ప్రకాష్, శ్రీకాంత్, సురేందర్ లు తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి మాకు ఇప్పించండి

**మండల గౌడ సంఘం మహిళలు**

**18వ రోజుకు చేరిన నిరసన**



**భీమదేవరపల్లి, ప్రభాతవార్త ఎఫ్రిల్ 16:**

కొత్తపల్లి గ్రామంలో మా భూమి మాకు ఇప్పించండి అని గౌడ సంఘం మహిళలు నిరవధిక నిరసన చేపట్టారు. ఆదివారం రోజున కొత్త పల్లి గ్రామంలో గౌడ సంఘం మహిళలు నిరవధిక నిరసన లో భాగంగా గౌడ సంఘం మహిళలు నాయకురాలు మాట్లాడుతూ గత 18 రోజుల నుండి నిరవదిక నిరసనలో 38 మంది మహిళలు పాల్గొంటున్నా గత మూడు సంవత్సరాల క్రితం మా కుల పెద్దకు అమ్మిన మూడెకరాల భూమి భయానగా 59 కుటుంబాలకు 66,000 రూపాయలు చొప్పున బ్యాంకు ఎకౌంట్లో జమ చేయగా మిగతా డబ్బులు సంవత్సరం నుండి వాయిదాలు వేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని నిరసన ద్వారా పోరాటం చేస్తున్నావని ఆవేదన వ్యక్తం చేశారు. నిరవధిక నిరసనలో పాల్గొన్న మహిళలందరూ రోజువారి వ్యవసాయ కూలీలుగా పనుల్లోకి వెల్లేవాల్లమని గత 18 రోజులు నుండి ఉపాధిని కోల్పోయి ఆర్థిక సంక్షోభంలో ఉన్నామని వెంటనే న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మహిళలు వారి కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కండ్డువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జే ఎస్ ఆర్



**ఎల్కతుర్తి, ప్రభాతవార్త ఎఫ్రిల్ 16:**

ఎల్కతుర్తి మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలో హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షురాలు రావు పద్మ, జిల్లా పార్టీ ఇంఛార్జి మురళీధర్ గౌడ్, సూర్యాపేట జిల్లా ఇంఛార్జి చాడ శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యకులు కుడుతాడి చిరంజీవి అధ్వర్యంలో గోపాల్ పూర్ వాసులు బి.జె.పి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అడేపు శ్రీవర్ధన్, కంచర్ల శంకరయ్య, బిమదేవరపల్లి మండల పార్లీ అధ్యక్షులు పైడిపల్లి పృధ్వీ రాజ్ గౌడ్, చిదురల వెంకటేష్, పల్లేపాటి మధుకర్, ఉసకోయిల ప్రకాష్, మంతుర్థి శ్రీకాంత్, మొదలగు వారు పాలుగోన్నారు.




# అంబేద్కర్ ఆశయ సాధనలో హెల్త్ క్యాంప్ ఒక భాగమే

**ఎంపీపీ మేకల స్వప్న**



**ఎల్కతుర్తి, ప్రభాతవార్త ఎఫ్రిల్ 16:**

అంబేద్కర్ ఐడియాలజీ నచ్చి ఆయన భావజాల వ్యాప్తి కోసం మండల కేంద్రంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం అభినంద నీయమని ఎంపీపీ మేకల స్వప్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ఆవరణంలో జర్నలిస్ట్ గూడెం శ్యామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భావజాల వ్యాప్తి కోసం జీవితాంతం కృషిచేసిన బొమ్మల కట్టయ్య, కర్రే నారాయణ జ్ఞుపకార్థం హనుమకొండ లోని శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్, కూరపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, డాక్టర్ అప్సర స్మైల్ డెంటల్ క్లినిక్ సహకారంతో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా ఎంపీపీ మేకల స్వప్న హాజరయ్యారు. ఈ క్యాంప్ కు హెల్త్ చెకప్ ఉచితంగా ఏర్పాటు చెయ్యగా ప్రజలు అధిక సంఖ్యలో పాలుగొని చెకప్ విజళ్ళారు. ఈ కార్యక్రమంలో సింగల్ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, స్థానిక ఎస్సీ పరమెష్ గూడెం శ్యామ్‌లు పాల్గొన్నారు.

# మాముసూర్ వెటర్నరీ ప్రిన్సిపాల్ కు అవార్డ్



**మామునూర్, ప్రభాతవార్త ఎఫ్రిల్ 16:**

ఎనిమల్ హస్బెండిరి పాలిటెక్నిక్ కాలేజీ మామునూర్ ప్రిన్సి పాల్ డాక్టర్ ఎం హనుమంతు రావు వెటర్నరీ యూనివర్సి టీ వైస్ ఛాన్స లర్ రవిందర్ రెడ్డి చేతుల మీదుగా పి.వి. నర్సి ంహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సి టీ మెరిటోరియస్ టీచర్ అవార్డ్ షర్ ది ఇయర్ 2022 అవార్డ్ పొందడం జరిగింది. ఈ అవార్డ్ ను డా.ఎం.హనుమంతరావు కాలేజి లో చేసిన సేవ కు గాను ఫోర్త్ కాన్వకేషన్ లో ఏప్రిల్ 16 న 2023 ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్బంగా పలువురు మాట్లడుతూ హనుమంతు రావు చేసిన కృషి కి తగిన ప్రతిషలంగా గుర్తించి అవార్డ్ ఇవ్వడం సంతోషం మని కొనియాడారు.

## కార్పొరేటర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మేయర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

బల్దియా పరిధిలోని 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను శోభారాణి అనిల్‌కుమార్ దంపుతుల 15వ వివాహ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని నగర మేయర్ గుండు సుధారాణి స్వయంగా వారి ఇంటికి వెళ్లి కార్పొరేటర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో బల్దియాకు చెందిన పలువురు మహిళలు కార్పొరేటర్లు పాల్గొన్నారు.



# డివిజన్లలో ఉచిత మీ సేవ దరఖాస్తు కేంద్రాలు

**ముస్లిం మైనారిటీ కుటుంబాలకు దుస్తుల పంపిణి**

**ఆత్మీయ తేనేటి విందులకు హాజరు.. తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 22వ డివిజన్ సుజిత్‌నగర్‌తో పాటు పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన జీవో 58, 59 అమలులో భాగంగా ఉచిత మీ సేవ దరఖాస్తు కేంద్రాలను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వాన, కేటీఆర్ మార్గనిర్థేశంతో తూర్పు నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నామని జీవో 58, 59 ద్వారా నిరుపేదలైన గుడిసెవాసులకు పట్టాలను అందించడమే ద్యేయంగా మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అర్హులైన ఏదలందరికి పూర్తి వివరాలతో మీ సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకొని దరఖాస్తులకు చెల్లించాల్సి న డబ్బులు సైతం తానే వ్యక్తిగతంగా చెల్లిస్తున్నానని ఆయన తెలిపారు.

**అల్పాహార, తేనేటి వింధుకు ఎమ్మెల్యే హాజరు...**

26, 27వ డివిజన్ కాశిభుగ్గ, రాంకీ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తత్తరి లక్ష్మణ్, పులి సురేష్, ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లి వారు ఏర్పాటు చేసిన అల్పాహారం, తేనేటి విందులో పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం ద్వారా రంజాజ్ పండుగ సందర్భంగా ముస్లిం మైనార్టీ కుటుంబాలకు దుస్తుల పంపిణి కార్యక్రమంలో భాగంగా ఆదివారం 21వ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ పుర్ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వస్త్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు బాలిన సురేష్, చింతాకుల అనిల్‌కుమార్, మహ్మద్, పుర్ఛాన్, ఆకుతోట తేజశ్వి, శిరీష్, మాజీ కార్పొరేటర్లు, సాదిక్, యాకుబ్, యెలగం లీలావతి, సత్యనారాయణ, అజాం, డివిజన్ అధ్యక్షులు అనిల్, శుక్రోద్దిన్, పుర్ఫోద్దీన్, అబ్దుల్లా, ముఖుర్, 22వ డివిజన్ ఇంచార్జి మావురపు గీత భాస్కర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కంచర్ల శివకుమార్, జీవో 58, 59 బాద్యులు దుబ్బ శ్రీనివాస్, మర్రి శ్రీనివాస్, డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మంత్రి కేటీఆర్ కృషితో నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి లబ్ధి

**- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్ష హన్మాన్లు - భీముని మల్లారెడ్డిపేటలో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం**

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**
మంత్రి కేటీఆర్ కృషితో సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి ఏదో ఒకరకమైన లబ్ధి చేకూరిందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు పర్ష హన్మాన్లు అన్నారు. గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కావడం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. కులం మతం అధికార పక్షం ప్రతిపక్షం అని చూడకుండా అందరికీ న్యాయం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి రావడం తన వ్యక్తిగత కిరీటంలా భావించడం లేదన్నారు. ముదిరాజ్‌లు విద్యా, ఉద్యోగ, ఆర్థిక రంగాల ఎదుగుదలకు తనవంతు కృషిచేస్తానన్నారు. తెలంగాణ ప్రభుత్వం బలహీన వర్గాల పిల్లలకై వేల సఖ్యలో గురుకుల పాఠశాలలు కళాశాలలు స్థాపించారని ముదిరాజ్ పిల్లలను మధ్యలో విద్యను మాన్పించకుండా ప్రతి ముదిరాజ్ కుటుంబం తమ పిల్లలను ఉన్నత విద్యకు ప్రోత్సహించాలని కోరారు. 14 శాతం జనాభాతో 50 లక్షల మంది ముదిరాజ్‌లు రాష్ట్రంలో ఉన్నట్లు తెలిపారు. ముదిరాజ్‌ల సమస్యలు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మరియు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ముదిరాజ్‌లను బీసీ డి నుండి బీసీ ఏ గ్రూపుకు మార్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టి కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ కల్పించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని అధికార పార్టీ బిజెపిని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పెద్దమ్మ ఆలయంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ముదిరాజ్ సంఘం నాయకులు హనుమాన్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ గ్రామశాఖ అధ్యక్షులు మెతుకు రాజు, మండలశాఖ అధ్యక్షులు వీరబోయిన రమేష్, ప్రధాన కార్యదర్శి షాత్రబోయిన లక్ష్మణ్, నాయకులు నాగారపు దేవేందర్, రాజేందర్, శివంది, దేవేందర్, దేవయ్య, సుతారి బాలవ్వ, పిట్ల శ్రీమతి నరసయ్య, బాబు, రాజు, తిరుపతి, నరేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం చేయాలని లింగంపేట వాసుల ఆందోళన

**- నిందితులను శిక్షించాలని ఎన్గల్‌లో నిరసన**

**- పోలీసుల జోక్యంతో ఆందోళన విరమణ**

**చందుర్తి, ప్రభాతవార్త :**
తమ కుమారుడిని హత్య చేశారంటూ న్యాయం చేయాలని లింగంపేట గ్రామానికి చెందిన బండారి శ్రీనివాస్-రేణుకతో పాటు గ్రామస్తులు చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఆదివారం ఆందోళన చేపట్టారు. లింగంపేట గ్రామానికి చెందిన బండారి శివ(19) అనే యువకుడు ఎన్గల్ గ్రామానికి చెందిన ఓ యువతను ప్రేమిస్తున్నాడని కోపంతో బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో శివను హత్య చేశారని లింగంపేట గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. యువత ఇంటిముందు నిరసన తెలిపేందుకు ఎన్గల్ గ్రామానికి చేరుకోగా విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి చేరుకొని ఆందోళనలను చెదరగొట్టారు. ఎన్గల్ గ్రామానికి చెందిన యువతి కుటుంబ సభ్యులు, బంధువులు బోయినపల్లి మండలం కోరెం గ్రామంలో బీరప్ప పట్నాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే ఉత్సవాలకు శివ కూడా వెళ్లారు. బీరప్ప ఉత్సవాలలో ఉన్న శివపై యువతి బంధువులు దాడి చేయడంతోనే తలకు గాయాలైనట్లు శివ కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ తమ కుమారుడి మృతికి కారణమైన యువతి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని శివ తల్లిదండ్రులు రేణుక శ్రీనివాస్ భోరున విలపించారు. మృతుని కుటుంబ సభ్యులకు అండగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్ నిలిచారు. శివ హత్యతతో సంబంధం ఉన్న నిందితులపై చర్యలు తీసుకోవాలని దప్పుల అశోక్ డిమాండ్ చేశారు. గ్రామంలో ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకోకుండా వేములవాడ సీఐలు వెంకటేష్, భన్సీలాల్, ఎస్ఐలు నాగరాజు, రమేష్, ప్రభాకర్, మహేందర్, రమాకాంత్ ఆధ్వర్యం లో భారీ బందోబస్తు నిర్వహిం చారు. ఏదేమైనా ప్రేమ వ్యవహారం లోనే యువకుడు బలైనట్లు మండల ంలో చర్చ జరుగుతుంది.



# ప్రజాసేవలో దుబ్బాక రమేష్

**-ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందిస్తూ ఆర్థికసాయం అందజేత**

**- జిల్లా వ్యాప్తంగా దుబ్బాక సేవలు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామ వాస్తవ్యుడు దుబ్బాక రమేష్ తల్లిదండ్రులు రాజవ్వ, మల్లయ్యలు...వీరిది సాధారణ మధ్య తరగతి కుటుంబం..దుబ్బాక రమేష్ చిన్నతనం నుండి కష్టపడుతూ అంచలంచెలుగా ఎదిగి కరీంనగర్‌లో స్థిరపడ్డాడు. ఊరిపై మమకారంతో పేద ప్రజలకు సాయం చేయాలనే లక్ష్యంతో గ్రామంలో ఉన్న పేదలకు సాయం చేసేవాడు. ఈ సేవలు ఊరు, మండలం దాటి జిల్లాకు విస్తరించాయి. గత నాలుగు, ఐదు సంవత్సరాలుగా నిరుపేదలకు సేవ చేస్తూ సామాజిక సేవకుడిగా దుబ్బాక రమేష్ జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్నాడు. రమేష్ ప్రస్తుతం రాజకీయాల్లో రాణిస్తూ, జిల్లా రజక సంఘం అధ్యక్షునిగా, బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు.

**రమేష్ సేవలు ఇలా...**

కరోనా విపత్కర సమయంలో లారీ లోడ్ బియనయంను పేదలకు పంపిణీ చేసి తన పెద్ద మనసును చాటుకున్నాడు. 300 మంది పేదింటి ఆడబిడ్డలకు పుస్తె, మట్టెలు, అభాగ్యులకు బియ్యం, నిత్యావసర సరుకులు, అనారోగ్యం బారినపడ్డవారికి ఆర్థికసాయం, భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన బాధితులకు సాయం అందివ్వడంతో పాటు దేవాలయాలకు, మహనీయుల విగ్రహాలకు విరాళం అందిస్తూ తదితర సేవా కార్యక్రమాలు చేస్తుంటారు.

## రమేష్ సేవలు అభినందనీయం



దుబ్బాక రమేష్ నేను స్నేహితులము. ఇద్దరం కలిసి చదువుకున్నాము. చిన్నతనం నుండే రమేష్‌కు సాయం చేసే గుణం ఉండేది. ఇప్పుడు రమేష్ జిల్లా వ్యాప్తంగా పేదలకు సాయం అందివ్వడం గర్వంగా ఉంది. ఇంకా భవిష్యత్తులో రమేష్ సేవలు విస్తరించాలని కోరుకుంటున్నా.

**- ఎంపిటిసి బైరినేని రాము, చిన్నలింగాపూర్**

## రమేష్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం



మా భర్తకు గత కొన్ని రోజుల క్రితం గుండెపోటు వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న సామాజిక సేవకార్యకర్త దుబ్బాక రమేష్ గుండె ఆపరేషన్ ఖరునచల నిమిత్తం హాస్పిటల్‌కు వచ్చి ఆర్థికసాయం అందించారు. దిక్కుతోచని స్థితిలో రమేష్ సాయం అందించడంతో మా ఆయన ఆసుపత్రిలో ప్రాణాలతో కోలుకున్నారు. ఇంతసాయం అందించిన రమేష్‌కు మా కుటుంబం తరపున జీవితాంతం రుణపడి ఉంటాం.

**-గుర్రం పద్మ**

# బూత్ స్థాయిలో బిజెపిని బలోపేతం చేయాలి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్**



గంభీరావుపేట, ప్రభాతవార్త : బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో మండల బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీ గెలిస్తే, నియోజకవర్గం గెలుస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా బూత్ స్థాయిలో ప్రతి బిజెపి కార్యకర్త పార్టీ గెలుపుకు కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల బిజెపిశాఖ అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, వార్డు సభ్యులు రాజిరెడ్డి, సీనియర్ నాయకులు సర్వోత్తం, స్వామిరాజ్, రాజుగౌడ్, కోడె రమేష్, మల్లేష్ యాదవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా గోవర్ధన్

**హుజూరాబాద్, ప్రభాతవార్త ః**



హుజూరాబాద్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా గోవర్ధన్ ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి వేల్పుల రత్నం తెలిపారు. ఆదివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయని తెలిపారు. ధ్రాన కార్యదర్శిగా చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ గంద్ర లీలారావు, సంయుక్త కార్యదర్శిగా కంది శ్రీను, కోశాధికారిగా ఎండి అబ్దుల్‌మదీన్, కార్యవర్గ సబ్యులుగా మండల యాదగిరి, పోలోజు శ్రీనివాస్‌లు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సాదుల రవీందర్ బాబు, కొలిపాక సారయ్య, పల్కల ఈశ్వర్‌రెడ్డి, సొల్లు సారయ్య, పరాంకుశం కిరణ్‌కుమార్, ఇనుముల రీందర్, ప్రసాద్‌బాబు, కుసుమ సారంగపాణి, గంగిశెట్టి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేయడం తగదు

**- పట్టణ సిఐ బొల్లం రమేష్**

**హుజూరాబాద్, ప్రభాతవార్త ః**




భాద్యతాయుతమైన పదవిలో ఉండి తనపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదని పట్టణ సిఐ బొల్లం రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తతతీత నెలత 12న మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన షాబుద్దీన్ అనే వ్యక్తి తన తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, ఇందుకు గ్రామ సర్పంచ్ నేరేళ్ళ మహేందర్‌గౌడ్, వార్డు మెంబర్ అజ్జులే కారణం అంటూ ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశామని పేర్కొన్నారు. ఈ ఘటనలో గ్రామ సర్పంచ్‌తో పాటు వార్డు మెంబర్‌ను అరెస్ట్ చేసి వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరు పరిచామని తెలిపారు. చట్ట పరిదిలోనే కేసును విచారణ చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. కొంతమంది నాయకులు, ప్రజాప్రతినిధులు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. కేవలం పోలీసులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

# మంత్రిని కలిసిన బీరప్ప కురుమ యూత్ అసోసియేషన్

**దేవరుప్పుల, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** దేవరుప్పుల మండలం చిన్నమదూరు గ్రామంలోని బీరప్ప కురుమ యూత్ సంఘం సభ్యులు తెలంగాణ రాష్ట్రపంచాయతీ రాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసారు. చిన్నమదూరు గ్రామంలోని కొన్ని సంవత్సరాల క్రితం కురుమ కాలనీలో కట్టిన భవనం ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందని దానిని బీరప్ప కురుమ యూత్‌కు కేటాయించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి బీరప్ప కురుమ యూత్ అసోసియేషన్‌కు కేటాయించడం జరిగిందని తెలిపారు. యూత్ కోరగానే స్పందించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శ్యామల విక్రమ్‌రెడ్డి, మొటికె ఆంజనేయులు, వాసర్ల ప్రశాంత్, నాగులపల్లి వీరాంజనేయులు, మంగ వీర స్వామి, వాసర్ల ఆంజనేయులు, చంద్రశేఖర్, భాస్కర్, సోమయ్య, అంజయ్య, వీరయ్య, సిద్దులు, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన వైఎస్సార్‌సిపి మండల అధ్యక్షులు



**చెన్నారావులు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త** వైఎస్సార్ తెలంగాణ పార్టీ మండల అధ్యక్షులు మండలంలోని జల్లి గ్రామానికి చెందిన జక్క వెంకన్న ఆదివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరితో పాటే బిఆర్ఎస్ నాయకులు హంస భద్రయ్యతో పాటు మరికొంత మంది ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కొత్తా పాత అనే తేడా లేకుండా కార్యకర్తలు ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, మాజీ ఎంపిటిసి ఆవుల రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, కూస సుదర్శన్, భూక్య సురేష్, మల్లారెడ్డి, బొల్లెపెల్లి మల్లస్వామి, లింగయ్య, వీరయ్య, సుదన్‌రెడ్డి, మెంతుల రమేష్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**దుగ్గొండి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త** ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకున్న వేళ మండలంలోని వెంకటాపురం సాహితి ఉన్నత పాఠశాలలో 2004-2005 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా చదువులు చెప్పిన గురువులకు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. 18 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒక్కరినొకరు అప్యాయంగా పలకరించుకొని ఆలింగనం చేసుకున్నారు. గతంలో జరిగిన వాటిని ఒకసారి నెమరు వేసుకున్నారు. చదువు నేర్చుకున్న తరగతి గదులను చూసి ఆనాటి తిపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హింగ్యె బుజంజ రావు, గీతాబాయి, హింగోలి రాజేశ్వరారావు, శ్రీనివాస్‌రెడ్డి, దోర్నాల రమేష్, కుసుంబ బాబు రావు, పొగాకు అచ్చయ్య, నాంపెల్లి రాజయ్య, కోడెం ఐలోని, శ్రీరామ్మూర్తి, ఎండి. రాజాసాహెబ్, దోర్నాల భాస్కర్, రమేష్, నవీన్, చిట్టి, విద్యార్థులు హింగ్యె వెంకటేష్, పొగాకు రాజేష్, నీలం నాగరాజు, రాజ్‌కుమార్, వేముల రాంబాబు, రాజ్‌కుమార్, రవీందర్, వసంత స్రవంతి సౌజన్యలు పాల్గొన్నారు.



## ఫోటో గ్రాఫర్ల రాష్ట్ర ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయండి




**నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త** ఫోటో గ్రాఫర్ల రాష్ట్ర ప్లీనరీ పమావేశాన్ని విజయవంతం చేయాలని నర్సంపేట డివిజన్ ఫోటో గ్రాఫర్ సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి మండ కార్తీక్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు మండల పిఎస్‌టిలు మరియు శాశ్వత సభ్యులతో నిర్వహిస్తున్న ప్లీనరీ సమావేశానికి నర్సంపేట డివిజన్లోని ఫోటోగ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా నర్సంపేట డివిజన్ ఫోటో గ్రాఫర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మండ కార్తీక్‌గౌడ్ పిలుపు ఇచ్చారు. వారు మాట్లాడుతూ దేశ ఫోటో గ్రఫి ప్లీనరీ సమవేశాన్ని తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ 18 ఏప్రిల్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 8గంటల వరకు శిల్పకళా వేదిక హైటెక్స్ ఎదురుగా, మాధాపూర్, హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారని, ఈ సమావేశంలో ఫోటో గ్రాఫర్లందరు వేలాదిగా తరలివచ్చి ఫోటో గ్రఫి సంఘం అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా కోరారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని చింతగూడెం గ్రామానికి చెందిన దుర్గం రాజు అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ ఐలాపూర్ మినీ మేడారం జాతర సమయంలో పోగొట్టుకోవడం జరిగింది. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయడం జరిగింది. దీంతో విచారణ మొదలు పెట్టిన ఎస్ఐ సురేష్ మొబైల్ యొక్క ఐఎమ్ఈఐ నెంబర్ ఆధారంగా మొబైల్ జాడను కనిపెట్టి, ఆదివారం రోజున దుర్గం రాజుకు అందించడం జరిగింది. అనంతరం ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ.. మొబైల్ పోగొట్టుకున్న యెడల నిర్లక్ష్యం వహించకుండా వెంటనే కంప్లైంట్ ఇచ్చిన యెడల న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి వార్త



## మైనార్టీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ అక్బర్‌పాషా



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** బీజేపీ మైనార్టీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తానేదార్‌పల్లి గ్రామానికిచెందిన అక్బర్‌పాషాను నియమించినట్లు బీజేపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆదివారం అక్బర్‌పాషా మాట్లాడుతూ బీజేపీ అధినాయకత్వం ఆదేశాల మేరకు క్షేత్ర, బూత్‌స్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు. భారత ప్రధాని నరేంద్రమోడీ అమలు పరుస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను బూత్‌స్థాయిలోకి తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తూ చైతన్యవంతం చేస్తానని తెలిపారు. బీజేపీ పార్టీ అన్ని మతాల వారిని సమానంగా చూస్తుందన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత పాలన కొనసాగుతుందని ప్రజలు నియంత పాలనకు చరమగీతం పాడి బీజేపీకి పట్టంగట్టే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షునికి సహకరించిన మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు అఫ్జల్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భాస్కుల ఆరోగ్యం, మండల ఎస్టీ మెర్చ నాయకులు అంగడి వెంకటేశ్ రాచర్ల సాంబరాజులకు అక్బరనపాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని వేళల్లో స్నేహితులకు అండగా మిలియన్ బ్యాచ్



**బచ్చన్నపేట, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :** బాల్య స్నేహితులకు అన్నివేళల్లో అండగా ఉంటూ స్నేహబంధానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. బచ్చన్నపేట మిలినియం బ్యాచ్ 1999-2000 పూర్వ విద్యార్థులు స్నేహితులు ఇటీవల అనారోగ్యంతో మరణించిన టెన్త్ క్లాస్‌మేట్ దాచేపల్లి శ్రీనివాస్ ఇద్దరు కుమార్తెల పేరుమీద ఎస్ఎస్‌సీ మిలీనియం సహాయ నిధి నుంచి ఒక్కొక్కరి మీద 40వేల చొప్పున 80వేల రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వారికి అందచేశారు. రాబోయే రోజుల్లో వారికి ఎలాంటి సహాయం అవసరం ఉన్నా ఎస్ఎస్‌సీ మిలియన్‌బ్యాచ్‌నుంచి సహకారం అందిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌సీ మిలియన్ బ్యాచ్ మిత్రుడు మదూరి వెంకటేశ్, నీల కుమారస్వామి, బొమ్మెన శ్రీనివాస్, కుడికాల సతీష్, గొట్టె కర్ణాకర్, కొత్తశ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, ఉపేందర్, భాస్కర్, చంద్రారెడ్డి, విఘ్నేశ్వర్, ప్రసాదన, గణేష్, మల్లారెడ్డి, రంజిత్, రవికుమార్, యాదగిరి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంకు ఇంటింటికి సీపీఐ



భూపాలపల్లి, ఎప్రిల్16, ప్రభాతవార్త

ప్రజా సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని, పట్టణ ప్రజా సమస్యల పరిష్కారంకు సీపీఐ ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ వెల్లడించారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సీపీఐ ఆద్వర్యంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమంకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సుభాస్‌కాలనీలో ఇంటింటికి సీపీఐ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించటంలో పాలక ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నిరంతరం పోరాటాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో పేద మద్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిత్యావసర ధరలు అకాశాన్ని అంటుతున్నాయని, దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని, రైతులకు గిట్టుబాటు ధరలేక చేసిన అప్పులు తీరక మనోవేదనకు గురై ఆత్మహత్యలు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడిదారులకు కారుచౌకగా కట్టబెడుతూ దేశంలో లాభాలతో నడుస్తున్న పలు సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి ప్రాంతం అయిన భూపాలపల్లి పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించటంలో పాలకులు విఫలం అయ్యారని విమర్శించారు. ఇందులో భాగంగా సమస్యలను గుర్తించి అధికారులు, పాలకుల దృష్టికి తీసుకపోవటం కోసం ఇంటింటికి సీపీఐ కార్యక్రమంను చేపట్టడం జరుగుతుందని అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 30 వార్డులలో మిషన్ భగిరధ పనులను పూర్తి స్థాయిలో చేపట్టి రక్షిత మంచినీటిని అందించాలని సూచించారు. పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్‌కుమార్, క్యాతరాజు సతీష్, కొరిమి సుగుణ, శ్రీనివాస్, తాళ్ల పోషం, నూకల చంద్రమౌళి, మాటేటీ శ్రీనివాస్, భీమయ్య, జోసఫ్, శ్రీకాంత్, ఆకునూరి మమత, నాగచందన, మమత, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లీం సోదరులకు కేసీఆర్ అందించే భరోసా రంజాన్ తోఫా

## - ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



పాల్వంచ, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద ముస్లీం సోదరులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అందించే భరోసానే రంజాన్ తోఫాలతో పాటు నగదు పంపిణీ అని నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం పాల్వంచ పట్టణంలోని పాత ఆర్డీవో సమావేశ మందిరంలో 20 మసీదులకు చెందిన ముస్లీం సోదరులకు 815 రంజాన్ తోఫాలతో పాటు రూ.1.60 లక్షల నగదును అందించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రరజలను ఆదుకోవడమే కేసీఆర్ లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా ముస్లీం నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. పాల్వంచ పట్టణ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలోని ఈద్గాను వనమా వెంకటేశ్వరరావు సందర్శించారు. రంజాన్ పండుగకు సుమారు రూ.1.50 లక్షలతో సుందరవంతంగా తయారు చేయాలని కమిషనర్ శ్రీకాంత్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కిలారు నాగేశ్వరరావు, కాంపెల్లి కనకేష్ పటేల్, కనగాల నారాయణరావు, బీఆర్ఎస్ మండల అద్యక్షుడు మల్లెల శ్రీరాంమూర్తి, పెద్దమ్మగుడి డైరెక్టర్లు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, బండి చిన్న వెంకటేశ్వర్లు, పద్దం పాపయ్య, ముస్లీం మైనార్టీ నాయకులు ఎండీ ఫయాజ్, హాసన్, మదార్, గౌస్, రెహమాన్, ఖాజా మొయినుద్దీన్, అక్బర్, బీఆర్ఎస్ నాయకులు సోమయ్య పాల్గొన్నారు.

# ముదిగొండ పుల్లయ్య వర్ధంతిలో మాజీ ఎమ్మెల్యే తాటి



ములకలపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :

మండల పరిధిలోని కమలాపురానికి చెందిన పాత్రికేయుడు ముదిగొండ శ్రీను తండ్రి పుల్లయ్య వర్ధంతి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పుల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. తాటితో పాటు జడ్పీటీసీ సున్నం నాగమణి, కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి రత్నభూషణం, పుష్పాల హనుమంతు, సోయం నాగరాజు, కొదుమూరి జగదీష్, తాండ్ర బుచ్చిబాబు, కేసుబోయిన నర్సింహారావు, సర్పంచ్ వాడే నాగరాజు, పెద్దాపురం నాగరాజు, చల్లా రమేష్, కోరంపల్లి చెన్నారావు, సోయం చిన్నారి, గాదెగోని వెంకటేష్ దేవ్, ముత్లిఫ్, పోతుగంటి లక్ష్మణ్, రామక్రిష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం

## - డాక్టర్ రఘునాథ్




సుజాతనగర్, ఏప్రిల్ 16 - ప్రభాతవార్త:

కాసాని లక్ష్మి మెడికల్ ట్రస్టు ద్వారా ప్రజలకు సేవ చేయడం తన అదృష్టం అని డాక్టర్ కాసాని రఘునాథ్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి సతనయం భవన్‌లో ఏర్పాటు చేసిన కాసాని లక్ష్మి మెడికల్ ట్రస్టు ఏడాది పూర్తైన సందర్భంగా వారు మాట్లాడుతూ... గత ఆరు నెలలుగా ట్రస్టు ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని, నేటి సేమాజంలో ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. షుగర్, బీపీ వంటి వ్యాధులు ప్రాణాంతకమైనవి కాకపోయినప్పటికీ వాటిపై ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని సూచించారు. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో సమతుల్యతను పాటించాలని అన్నారు. ప్రతీ నరెలా వచ్చే వారు చుట్టుపక్కల ఉన్న వారికి ట్రస్టు సేవలు తెలియపర్చాలని అన్నారు. సీపీఎం రాష్ట్ర నాయకుడు కాసాని ఐలయ్య మాట్లాడుతూ... తమ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశామని, కరోనా సమయంలో మండల వ్యాప్తంగా నిత్యావసరాలు పంపిణీ చేశామని అన్నారు. ట్రస్టు సభ్యులు వీర్ల రమేష్, నల్లగోపు పుల్లయ్య, గురిజాల శ్రీను పాల్గొన్నారు.




# ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

## -ప్రిన్సిపాల్ బిక్షపతి

## -80 శాతం మంది విద్యార్థులు హాజరు

చిట్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గురుకుల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన గురుకులాల ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ గొల్కోండ బిక్షపతి తెలిపారు. 484 మంది విద్యార్థులకు గాను, 388 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. 96 మంది విద్యార్థులు గౌర్హాజర్ కాగా 80 శాతం మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు. వేసవి కాలం దృష్ట్యా పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఏర్పాటు చేసినట్లు చెప్పారు

# సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం.

## -సీఐ వేణు చందర్.

చిట్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని సిసి కెమెరాలతో నేరాలను అదుపు చేయవచ్చని సిఐ దాసరపు వేణు చందర్ అన్నారు. మండలంలోని అందుకు తండ గ్రామాంలో రూ.2.50లక్షలతో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను ఎస్సై కృష్ణ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. మారుమూల గ్రామ మైన అందుకుతండలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని సర్పంచ్ సిద్ధాంతి భాస్కర్, పాలకవర్గాన్ని, స్థానిక గ్రామస్తులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని సీఐ స్పష్టం చేశారు. గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. వాహనదారులు పోలీసు నిబంధనలను పాటించి, తమకు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి భూక్య సుజాత ఉప సర్పంచ్ రజిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అదుపు తప్పిన ఇసుక లారీ

## విద్యుత్ స్తంభానికి ఢీ, తప్పిన ప్రమాదం

చిట్యాల, ఏప్రిల్ 16, ప్రభాతవార్త



మండలంలోని ఒడితల గ్రామంలో మూలమలుపు వద్ద ఇసుక లోడుతో వెళ్తుతున్న లారీ ప్రమదవశాత్తు అదుపుతప్పి ంది. విద్యుత్ స్తంభానికి ఢీ కొనడంతో విద్యుత్ సరఫరాలు నిలిచిపోయినట్లు ప్రత్యేక సాక్షులు తెలిపారు. ఈ సంఘటనలో పెను ప్రమాదం తప్పినట్లు గ్రామస్తులు చెప్పారు. వెంచరామి శివారు మానేరు వాగు నుండి ఇసుక లోడుతో టి ఎస్ 03 యు బి 0366 నెంబర్ గల లారీ భూపాలపల్లి వైపు వెళ్లుతుండగా గ్రామ శివారు మూలమలుపు వద్ద ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటన డ్రైవర్ సురక్షితంగా బయటపడినట్లు చెప్పారు.

# నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ లైన్ పైపులు

*- పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు-ఆర్ అండ్ బి రోడ్డుకు 30అడుగుల దూరంలో వేయాల్సి ఉండగా రోడ్డునే అర అడుగు కట్*





*ముదిగొండ, ఏప్రిల్ 16, ప్రభాతవార్త :*
మండలంలోని వల్లభి, బాణాపురం, కమలాపురం, గ్రామాలలో మేఘా గ్యాస్ కంపెనీ వారు గ్యాస్ లైన్లు, పైపులు వేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు మేఘా గ్యాస్ లైన్ కంపెనీ వారికి గ్యాస్ పైప్ లైన్ వేయుటకు ఆర్ అండ్ బి రోడ్డు నుండి 30అడుగుల దూరంలో గ్యాస్ పైపులు వేయడానికి పర్మిసన్ ఇవ్వగా గ్యాస్ లైన్ వేసే గుత్తేదారులు నిబంధనలకు విరుద్ధంగా ఆర్ అండ్ బి రోడ్డు నుండి 30అడుగులు తీయకపోగా రోడ్డునే అర అడుగు కట్ చేసి పైపు లేన్లను వేయడం జరుగుతుంది. ఆర్ అండ్ బి రోడ్డుని కట్ చేసి గ్యాస్ లైన్లు వేయటం ఏమిటని గ్రామస్తులు గ్యాస్ లైన్లను ఆపి సంబందిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆర్ అండ్ బి, డీఈఈకి, గ్రామస్థాయిలో పంచాయితీ కార్యదర్శులకు మండల అభివృద్ధి అధికారికి, ఈ సమస్యను తెలిపినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్డుని కట్ చేసి గ్యాస్ పైప్ లైన్లు రూమ్‌లో వేయటం వలన భారీ వాహనాలు రోడ్డు మార్గం దిగినప్పుడు గ్యాస్ పైపులకు డామేజ్ అయ్యి గ్యాస్ లిక్ అయ్యే అవకాశం లేకపోలేదని, రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు విస్తీర్ణం పనులు జరిగితే గ్యాస్ పైపులు దెబ్బతిని గ్యాస్ లీక్ అయ్యే అవకాశం ఉంది. తద్వారా జీవకోటికి ప్రమాదం పొంచి ఉన్న ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకి పక్కనే ఉన్నటువంటి గ్యాస్ లైన్‌లో తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత



*నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*
నేలకొండపల్లి గ్రామంకు చెందిన ఐఎఫ్‌టియు అనుభంద తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మికుడు మంద గురుస్వామి గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు గురుస్వామికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆదివారం మృతుడు మంద గురుస్వామి ఇంటికి ఐఎఫ్‌టియు అనుభంద తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ నాయకులు వెళ్ళి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు గురుస్వామి చిత్రపటంకు వారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు వారు రూ.5వేలు ఆర్ధిక సహాయం అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పెయింటింగ్ యూనియన్ మండల కమిటి అధ్యక్షుడు పెద్దపాక వెంకన్న, ఉపాధ్యక్షుడు సట్టు శ్రీను, నాయకులు పగిడికత్తుల సాలయ్య, వెంకట్, శ్రీనివాసులు, యాకూబ్‌మియా, వంశీ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



*మహబూబాబాద్(నెహ్రూసెంటర్) ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*
వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేవరకు తమ సంఘం అద్వర్యంలో దశలవారి అందోళనలు కొనసాగిస్తామని రాష్ట్ర గౌరవ అద్యక్షులు గుంజు నర్సింహులు తెలిపారు.అదివారం జిల్లా కేంద్రంలో వడ్డెర కుల హక్కుల సంఘం అద్వర్యంలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వాలపై వత్తిడి పెంచాలని అందుకు అందోళనలను ఉదృతం చెయ్యాలని ఈ నెల 21న వరంగల్‌లో వడ్డెర కుల సంఘం అద్వర్యంలో జరిగే బహిరంగ సభకు జిల్లా నుండి బారిగా తరలి రావాలని కోరారు. ఈ బహిరంగ సభకు తరలించడానికి అడ్‌హాక్ కమిటి వేశారు కమిటి సభ్యులుగా బత్తుల సారయ్య,సంపంగి రామచంద్రు ,గుంజునర్సింహులు,వల్లెపు ఉప్పలయ్య,రాపోలు ఎల్లయ్య,వల్లెపు రామకృష్ణ,మక్కల నాగలక్ష్మి,వల్లెపు రామదాసు లను ఈసమావేశంలో ఎన్నుకున్నారు.

## నాయకులు.. కార్యకర్తలు ప్రజలకు చేరువ కావాలి: ఎమ్మెల్యే కందాళ



*ఖమ్మం రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*
ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు, అందజేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేస్తూ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు చేరువ కావాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బారుగూడెం మహ్మదీయ కళాశాల ఆవరణలో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభకు కందాళ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కొన్ని నెలల క్రితం నియోజకవర్గంలో మూడు కళాశాలలకు అనుమతి లభించిందని, రూరల్ మండలంలోని మద్దులపల్లి, పాలేరులోని రెండు కళాశాలలు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. అదేవిధంగా జవహర్‌లాల్ నెహ్రూ ఇంజనీరింగ్, ఫిషరీస్, పాలిటెక్నిక్, నర్సింగ్ కళాశాలలు ఈ విద్యాసంవత్సరంలోనే ప్రారంభమవుతాయని, వీటితో పాటు రోడ్ల నాణ్యత, ఏర్పాటు విషయంపై కూడా దృష్టి సారించామన్నారు. మండలం నుండి ఖమ్మం నగరం వరకు ఫోర్‌లైన్ రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు చేరువై మరోసారి ప్రభుత్వం ఎన్నికయ్యేలా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, జెడ్పీటీసీ వై. వరప్రసాద్, ఎంపీపీ ఉమ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చికి మద్దతు ధర కల్పించాలి

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
మిర్చి రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని బీఎస్‌పి ఇల్లెందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ డిమాండ్ చేశ్శారు. ఆదివారం టేకులపల్లి మండలంలోని పలు గ్రామల్లో మిరప రైతులు, కూలీలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని బీఎస్పీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. మిరప కూలీలకు లేబర్ కార్డులు, బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంతారావు, లోకేష్, వాసు, జస్వంత్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## తెలుగుదేశంకు పూర్వ వైభవం కల్పించాలి



*నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*
తెలుగుదేశం పార్టీకి తిరిగి పూర్వ వైభవం కల్పించాలని నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొంగడలరావు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు టిడిపి పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇంటిటికి వారు తిరిగి తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని నమోదు కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాసు మల్లయ్య, మండల నాయకులు సూరపనేని రామకృష్ణ, నూక హనుమంతరావు, గోగినేని వెంకటసీతారామారావు, కుక్కల ఆనందరావు, పావులూరి వెంకటేశ్వరరావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్‌కే.నాగుల్‌మీర, గుండు శ్రీను, వెంకటరామారావు, మద్దినేని మహేష్, నూతన ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్టాండ్‌ను వెంటనే ప్రారంభించాలి

*నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి నందు మూతబడిన ఆర్‌టిసి బస్టాండ్‌ను తిరిగి వెంటనే ప్రారంభించాలని ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య డిమాండ్ చేసారు. ఈ మేరకు ఆదివారం మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో కే.జమలారెడ్డికి ప్రజాపంథా ప్రతినిధి బృందం వినతిపత్రం అందచేసారు. ఆర్‌టిసి బస్టాండ్‌ను తిరిగి ప్రారంభించేందుకు కృషి చేస్తానని ఎంపిడివో ్డి హామీ ఇచ్చారు. గత కొన్నేళ్ళుగా నేలకొండపల్లి లో ఆర్‌టిసి బస్టాండ్‌ను మూసి వేసారని, ఫలితంగా ప్రయాణికులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పుల్లయ్యచెప్పారు. ప్రయాణికులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని,అలాగే, పాత బస్టాండ్ సెంటర్, హైస్కూల్ సెంటర్, పోలీసు స్టేసన్ సెంటర్‌లలో బస్ షెల్టర్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిర్రా బిక్షం, పగిడికత్తుల రామదాసు, కనకపూడి రవికుమార్, ఎల్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిపిఆర్‌పిఏ రాష్ట్ర కమిటి సభ్యుడుగా 'వల్లంచెట్ల'



*నేలకొండపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:*
తెలంగాణ ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టిపిఆర్‌పిఏ) రాష్ట్ర కమిటి సభ్యుడుగా నేలకొండపల్లి గ్రామంకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, సంఘం బాధ్యుడు వల్లంచెట్ల భాస్కరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. హైదరాబాద్ నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందుశని, ఆదివారంలలో టిపిఆర్‌పిఏ అయిదవ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభలలో రాష్ట్ర కమిటి సభ్యుడుగా వల్లంచెట్ల భాస్కరరావు ఎన్నిక కావడం పట్ల టిపిఆర్‌పిఏ పాలేరు డివిజన్ కమిటి అధ్యక్షుడు ఏటుకూరి రామారావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్.భాస్కరరెడ్డి పాల్గొని తమ హర్షం ప్రకటించారు.

# శ్రీరామగిరి, వెంకటాపురం హైలేవల్ బ్రిడ్జి పనులను పూర్తి చేయాలి

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారధి**

*నెల్లికుదురు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త*

మండలంలోని శ్రీరామగిరి, వెంకటాపురం గ్రామాల మధ్య నిర్మాణం చేపడుతున్న హైలేవల్ బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారధి డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీరామగిరి, వెంకటాపురం గ్రామాల మధ్య నిర్మాణం చేపడుతున్న హైలేవల్ బ్రిడ్జి పనులు పూర్తి చేయకుండా వదిలేసిన పనులను సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రామాలకు వారధిగా ఉన్న ప్రధాన రహాదారి బ్రిడ్జి నిర్మాణపు పనులు పూర్తి కాకపోవడంతో వాహానదారులు, ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం న్నారు. రైతులు కేసముద్రం మార్కెట్‌కు పోవా లంటే ఈ బ్రిడ్జి ప్రధానం అన్నారు. నిర్మాణం చేపట్టిన ఎస్‌విఎస్ కన్‌స్ట్రక్షన్ పనులు పూర్తి చేయ కుండా మధ్యలోనే గాలికొదిలే శారన్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి సదరు కన్‌స్ట్రక్షన్ వారిపై చర్యలు తీసుకుని వెంటనే నిర్మాణం చేపట్టె విధంగా హుకుం జారీ చేయాలన్నారు. లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వరిపెల్లి వెంకన్న, చిర్ర సత్యనారాయణ, గార అనీల్, పెరుగు కుమార్, నవీన్, చింతకుంట్ల వెంకన్న, లింగ్యానాయక్, బీమ్, బాబి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అసమానమైన వ్యక్తికి..అరుదైన గౌరవం

**-వెంకటరమణచౌదరికి తెలుగు రత్న అవార్డు ప్రధానం**

**-అవార్డుతో బాధ్యత మరింత పెరిగింది**

*మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



నిరాండంబరత..నిస్వార్థమైన ప్రజాసేవ, ప్రజలే కుటుంబమంటూ గ్రామస్వరాజ్య స్థాపనలో భాగంగా గ్రామాభివృద్ధికి ధ్యేయంగా పనిచేసిన తనకు లభించిన అపూర్వ గౌరవం మా గ్రామ ప్రజలందరికి చెందుతుందని తెలుగు రత్న అవార్డు గ్రహిత, శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి) అన్నారు. ఇటీవిల జాతీయ గ్రాయ గ్రామీణ్ పంచాయతీ అవార్డులో భాగంగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ వెంకట రమణచౌదరి(బాబి)ని తెలుగు ఉదగాది మహోత్సవాలు జయహో భారతీయం 6వ వార్షికోత్సవ సందర్భంగా తెలంగాణ అసోసియేషన్ అఫ్ సౌత్ అఫ్రికా వారి అధ్వర్యంలో విజయవాడలోని తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేద్రంలో అదివారం వేలాది మంది అహుతులు మధ్య రాష్ట్ర ఉన్నతాధికారుల సమక్షంలో తెలుగురత్న అవార్డుప్రధానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత వెంకటరమణచౌదరి మాట్లాడుతూ తెలంగాణలో నూతన గ్రామపంచాయతీల ఏర్పాటులో భాగంగా అవిష్కరించిన తమ గ్రామపంచాయతీని ప్రభుతన్వం అందించే నిధులను ప్రజా భాగస్వామ్యంతో, ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళికబద్దంగా, శాశ్వత ప్రాతిపదికన వనరుల కల్పన ధ్యేయంగా నిస్వార్థంగా పనిచేసిన తనకు లభించిన ఈ అరుదైన గౌరవాన్ని మా గ్రామ ప్రజలకు అంకితమిస్తున్నారు. ఈ సందర్భంగా అయన నిర్వాహకులు ఘనంగా సన్మానించి, అభినందించారు. అవార్డు గ్రహితను పలువురు ప్రశంసించారు.

# దర్గాలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు

*చింతపల్లి,16ఎప్రిల్,ప్రభాతవార్త:*



చింతపల్లి మండల పరిధిలోని పికె మల్లేపల్లి గ్రామంలో గల హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్‌ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయుకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో యాచారం మాజి జెడ్‌పిటిసి కర్నాటి రమేష్, సీనియర్ నాయకులు రాజునాయక్, దర్గా కమిటి చైర్మర్ కెవి.రమేష్‌రాజ్ బంటి యూత్ ఫోర్స్ సభ్యులు జెర్కొని రాజు, జానీపాషా, బద్రినాథ్‌గుప్తా, బొట్టు ప్రవీణ్, కల్లూరి శివ, సాయి,కరునాకర్ ,పవన్, గణేష్, చింటూ, దర్గా ముజావర్‌లు మహ్మద్ జయ్యుద్‌పాషా, యూసుఫ్ పాషా, షరీఫ్ పాషా, దర్గ కమిటి సభ్యులు అనిల్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టుపై నుండి పడి గాయాల పాలైన గీత కార్మికుడు

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*

ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన అరెల్లి రమేష్‌గౌడ్(40) ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి ప్రక్కటెముకలు విరిగి తీవ్ర గాయాల పాలైనాడని తోటి గీత కార్మికులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్‌గౌడ్ కుటుంబం కల్లు గీస్తే వచ్చే ఆదాయంపైనే ఆధారపడి ఉందని, కావున ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాలని తోటి గీత కార్మికులు కోరుతున్నారు.

# రూ.10వేల అర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే

*మిర్యాలగూడ అర్బన్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపురంకాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో దెబ్బతిన్న జమీలబేగం ఇంటిని అది వారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పరిశీలించారు. ఘటనలో ఇంట్లోని వస్తువులు అగ్నికి అహుతై అస్థి నష్టం జరిగినటున్ల గుర్తించిన ఎమ్మెల్యే బాధితురాలికి రూ.10వేల అర్థిక సాయం చేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా అదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, శ్రీనివాస్‌గౌడ్, సలీమ్, మదార్‌బాబా, రాజేంద్రప్రసాద్, ఇమ్రాన్, నాగభూషణంలున్నారు.

# ఇందుర్తిలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎంపిపి, సర్పంచ్

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కు లను ఎంపిపి కునారపు రేణుక దేవి, సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీని వాస్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ... సిఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టి అమలు చేశారన్నారు. అందులో భాగంగా పేదింటి ఆడబిడ్డల పెండ్లీలకు కానుకగా కళ్యాణ లక్ష్మి పథకం కింద ఒకరికి ఒక లక్ష 116 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందుర్తి గ్రామంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఇంటింటికి పోయి చెక్కులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్, సర్పంచులు అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, గోవిందుల ఎల్లస్వామి, ఎంపిటిసి తిప్పారపు శారద సంపత్, ఓదెల మల్లన్న, ఆలయ కమిటి సభ్యులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, పరుపాటి మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ బొద్దిరెడ్డి రాజిరెడ్డి, విఆర్ఏ మహేష్, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

# చిన్నారుల భవిష్యత్తుకు అండగా

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 16 ప్రభాతవార్త*




అందరివాడిగా ఉంటూ తనకు వీలైనంత సహాయం చేసే మనసున్న నాయకుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరో మారు తమ దాతృత్వగుణాన్ని చాటుకున్నారని ఆయన అభిమానులు కొనియాడారు. మండలంలోని కొండపాకోని గూడెం గ్రామానికి చెందిన గుండ్ల పల్లి వెంకన్న ఇటీవలి గుడెంపోటుతో మరణించగా, కొద్ది రోజుల క్రితం అతని భార్య కూడా చనిపోయింది. చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయిన వారి ఇద్దరు కుమారులు పరశురాములు, శివకుమార్‌లకు అండగా తానున్నాంటూ ఆయన ముందుకు వచ్చి వారికి 50 వేల రూపాయల ఆర్థిఖ సమాయం అందజేయడంతో పాటు వారిద్దరి పై చదువుల బాధ్యత తనదే అని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరే విధమైన పహాయం కావాలన్నా నేనున్నాని భరోసా ఇచ్చారని తెలిపారు.

# నూతన కార్యవర్గం ఏర్పాటు

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 16 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఆదివారం ఏర్పాటు చేశారు. నూతన అధ్యక్షునిగా సోమ యుగంధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోలగోని నరేశ్, కోశాధికారి పైళ్ళ నర్సిరెడ్డి, ఉపాధ్యక్షునిగా మల్లెబోయిన సత్తయ్య, సహాయ కార్యదర్శి ఎక్కూరి చిరంజీవి ప్రమాణ స్వీకారం చేశారు. లారీ ఓనర్ల సమస్యలు తీర్చడానికి పూర్తి కృషి చేస్తామని అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మాజి అధ్యక్షుడు సామ కొండల్ రెడ్డి, కార్యదర్శి పన్నాల నరేందర్ రెడ్డి, లారీ యజమానులు వెంకట్ రడెడ్డి, సోమిరెడ్డి, రమేశ్, కృష్ణారెడ్డి, సైదులు, ప్రవీణ్ రెడ్డి, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మదనాపురం గ్రామ పంచాయితికి ప్రథమ బహుమతి

*చింతపల్లి,16ఎప్రిల్,ప్రభాతవార్త:*



చింతపల్లి మండ పరిధిలోని మదనాపురం గ్రామ పంచాయితీలో బృహత్ పల్లెప్రకృతి వనం 15ఎకరాలలో అభివృద్ధి చేసినందుకుగాను తెలంగాణ రాష్ట్రంలో మదనాపురం గ్రామం ప్రథమ బహుమతి అందుకుంది. ఈ మేరకు బహుమతిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ,రాష్ట్ర రైతు బంధు అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డిల చేతులమీదుగా గ్రామ సర్పంచ్ ఉడుత అఖిల యాదవ్, పంచాయితి సెక్రటరీ తీగల కవితలు అందుకున్నారు. గ్రామాభివృద్ధికొరకు సహకరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎల్ఓసి అందజేత

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 16 ప్రభాతవార్త*

చికిత్స తరువాతే కాదు చికిత్సకు ముందే అవసరమైన అన్ని ఖర్చులను ప్రభుత్వం చెల్లించే విధంగా ఎల్ఓసిని అత్యవసర చికిత్స కొరకు అంద జేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శం అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన నీల లింగయ్య అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.2 లక్షల రూపాయల ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు ఆయన అందేశారు.

# కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

**మానుకోటలో ఉద్యోగ ఉపాధ్యాయుల భారీ ర్యాలీ**

**ఆసరా పెన్షన్ కన్నా ఉద్యోగుల పెన్షన్ అధ్వాన్నం**

**మహబూబాబాద్, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని సిపిఎస్ ఉద్యోగుల సంఘం (టిఎస్‌సిపిఎస్‌ఇయు) రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి డిమాండ్ చేసారు. సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలన్న డిమాండ్‌తో జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పెన్షన్ కానిస్టిట్యూషనల్ మార్చ్ (ర్యాలీ)ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ లోపభూయిష్టమైన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు పరచాలని కోరారు. కేంద్రంలోని పిఎఫ్ఆర్డీఏ చట్టాన్ని వెనక్కు తీసుకునే వరకు తమ పోరాటాలు ఆగవన్నారు. ఇప్పుడున్న సిపిఎస్ విధానం వల్ల పదవీ విరమణ పొందిన ఉద్యోగికి వచ్చే పెన్షన్ ఆసరా పెన్షన్ కన్నా తక్కువగా ఉంటుందన్నారు. తమ పోరాటాల ద్వారా ఇప్పటికే గ్రాట్యుటీ ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్నామని, పాత పెన్షన్ విధానాన్ని కూడా త్వరలో సాధించుకుంటామని అన్నారు.




సిపిఎస్ అంతం కోసం చేపడుతున్న దశలవారీ పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరి సంపూర్ణ సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు రవిచంద్ర, శ్రీకాంత్‌నాయక్, జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పూసపాటి నాగముని, గోపు లక్ష్మీకాంత్, కోషాధికారి మల్లేషం, సభ్యులు వీరన్న, అశోక్‌కుమార్, వివిధ సంఘాల నాయకులు హరికోట్ల రవి, సంక భద్రినారాయణ, మల్లారెడ్డి, చుంచు శ్రీశైలం, వడ్డెబోయిన శ్రీనివాస్, వీరునాయక్, సదానందం, డాక్టర్ రాజ్‌కుమార్, ప్రభాకర్, ప్రవీణ్, జి.రవీందర్, రమేష్, వివిధ మండలాల నుండి తరలివచ్చిన సంఘ భాధ్యులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ రాజకీయ జీవితం కెసిఆర్ బిక్షే

**- కెసిఆర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదు - నిష్పక్షపాతంగా పని చేస్తున్న అధికారులపై ఆరోపణలు మానుకో**

**- ఎంపిపి ఇరుమళ్ళ రాణి**



**హుజూరాబాద్, ప్రభాతవార్త :**

ఈటల రాజేందర్ ఇప్పుడు అనుభవిస్తున్న రాజకీయ జీవితం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పెట్టిన బిక్ష అని హుజూరాబాద్ ఎంపిపి ఇరుమళ్ళ రాణి - సురేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... చెల్పూర్ గ్రామంలో చికెన్ షాపు నిర్వహిస్తున్న వితంతు మహిళపై సర్పంచ్ నేరెళ్ళ మహేందర్‌గౌడ్ దుర్భాషలాడడం వల్లే ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని అన్నారు. గ్రామంలో సుమారుగా పది డబ్బాలు ఉన్నప్పటికి గత మూడు సంవత్సరాలుగా ఆ మహిళను మాత్రమే డబ్బా తొలగించాలని వేధిస్తున్నాడని సదరు మహిళ గతంలో అధికారులకు సైతం ఫిర్యాదు చేశారని తెలిపారు. సర్పంచ్ వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడిందని సదరు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో నిష్పక్షపాతంగా పని చేస్తున్న సిఐపై ఈటల రాజేందర్ ఆరోపణలు చేయడం భాదకరమని అన్నారు. భాదిత మహిళకు భరోసా నివాల్సింది పోయి వేధింపులకు పాల్పడ్డ బిజెపి నాయకునికి ఈటల రాజేందర్ వత్తాసు పలకడం సిగ్గుచేటని అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మహిళలపై దాడులు జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ షీ టీంలను ఏర్పాటు చేసిన మహిళలకు రక్షణ కల్పిస్తున్నారని అన్నారు. ఈటల రాజేందర్ చేసినట్లు హత్య, కక్ష సాధింపు రాజకీయాలు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి చేయడని, ఈటల రాజేందర్ మంత్రిగా ఉన్న సమయంలో తిప్పారపు సంపత్, తన అనుచరులపై తప్పుడు కేసులు బనాయించడని, పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్‌పై కేసులు పెట్టి వేధించడం వల్లే మృతి చెందిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. హుజూరాబాద్ నియోజక వర్గంలో 3500 మందికి దళిత బంధు రాలేదని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాడని, గత పది రోజులుగా దళిత బంధు రానివారు దరఖాస్తులు చేసుకునే అవకాశాన్ని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి కల్పించారని తెలిపారు. ఈటల రాజేందర్ తన రాజకీయ లబ్ధి, ఉనికి కోసమే ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. మహిళలను కించ పరిచే విధంగా మాట్లాడితే ఈటల రాజేందర్‌ను నియోజక వర్గంలో తిరుగనియ్యా మని హెచ్చరించారు. ఆయనకు ఆస్తులు సంపాదించకోవడంపై ఉన్న శ్రద్ధ హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై ఏనాడు లేదని అన్నారు. పాడి కౌశిక్‌రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు కళ్ళెపల్లి రమాదేవి, మొలుగు సృజన, మారెపల్లి సుశీల, ఉజ్మా నూరిన్, నాయకురాళ్ళు పావని, కొయ్యడ శ్రీదేవి తదితదరులు పాల్గొన్నారు.

# సిఎల్‌పి నాయకులు బట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్**

**పెగడపల్లి, ప్రభాతవార్త :**

సిఎల్‌పి నాయకులు బట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ ఈ నెల 18 న ధర్మారం మండలం నుండి దొంగతుర్తి వరకు సాగే పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నంచర్ల, లింగాపూర్ సర్పంచ్‌లు గోలి మహేంధర్ రెడ్డి, ఈరెల్లి శంకర్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కర్యాదర్శి చాట్ల విజయ భాస్కర్, నాయకులు సురకంటి



సత్తిరెడ్డి, పూసాల తిరుపతి, మద్దెల సుధీర్, తోట మల్లేశం, శ్రీరామ్ అంజయ్య, తిరుపతి, జితేంధర్ గౌడ్, రమణారెడ్డి, రాజేష్ తదితరులు ఉన్నారు.

## చల్వాయి మద్యం దుకాణంలో చోరీ

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

పసర ఎస్సై సిహెచ్.కరుణాకర్‌రావు గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామం పొలిమేరలో ఉన్న మారుతి మద్యం దుకాణంలో శనివారం రాత్రి చోరీ జరిగినట్లు పసర ఎస్ఐ సిహెచ్.కరుణాకర్‌రావు తెలిపారు. ఆదివారం పసర పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కరుణాకర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి మారుతి మద్యం దుకాణం పై భాగంలోని కప్పు రేకులను తొలగించి చోరీకి పాల్పడినట్లు తెలిపారు. రూ.2.40లక్షలు పైచిలుకు మద్యం, 5700 నగదు చోరీకి గురైనట్లుగా తెలిపారు. దుకాణం సూపర్వైజర్ పోశాల కార్తీక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కరుణాకర్‌రావు తెలిపారు.

## ప్రజా పంపిణీపై పివైఎల్ ప్రచారం

**గూడూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు బియ్యమే కాకుండా నిత్యావసరాలను కూడా ఉచితంగా అందజేయాలనే డిమాండ్‌తో పివైఎల్, పిబోడబ్ల్యు విభాగాల ఆధ్వర్యంలో ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈమేరకు గ్రామాల్లోని రేషన్ దుకాణాలను సందిర్శించి ఆయా గ్రామాల ప్రజలతో మాట్లాడుతున్నారు. ఇందులో భాగంగా మండలంలోని అప్పరాజుపల్లి గ్రామంలోని రేషన్ దుకాణాన్ని పివైఎల్ ఆధ్వర్యంలో ఆదివారం సందర్శించి అక్కడ వారు తమ గళం వినిపించారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య మాట్లాడుతూ రాయితీలు కార్పోరేట్లకు కాదు..పేదలకు ఇవ్వండి అనే నినాదంతో పివైఎల్, పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీ ఆదోళనకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ప్రతి రేషన్‌కార్డు దారుడికి కేంద్రం, రాష్ట్రం ఐదేసి కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణి చేయాలని, మంచినూనె, కందిపప్పు, చింతపండు, పంచదార, టీపొడి, ఉప్పు, కారం, పసుపు, గోధుమలు, పల్లీలు ఉచితంగా ఇవ్వాలని, 50శాతం సబ్సిడీపై వంట గ్యాస్ అందజేయాలని, కొత్తవారికి రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేసారు. కార్పోరేట్ కంపెనీలకు లక్షలకోట్లు రుణాలు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇవ్వాల్సిన రేషన్ సరుకులను మాత్రం ఉచితాలు సరికాదంటూ ఒక్కొక్కటి రద్దు చేసుకుంటూ చివరికి కేవలం బియ్యం మాత్రమే పంపిణి చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. పేదలకు అందాల్సిన సరుకుల విశయంలో జరుగుతున్న అన్యాయంపై గ్రామగ్రామాన ప్రచారం చేస్తూ పేదలకు వివరిస్తూ సంతకాల సేకరణ చేయనున్నట్లు తెలిపారు.

## నేడు రంజాన్ దుస్తుల పంపిణి

**గూడూరు, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పేద ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వ పరంగా రంజాన్ కానుకగా అందజేస్తున్న దుస్తుల పంపిణి కార్యక్రమం ఈనెల 17న చేపడుతున్నట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. ఈమేరకు పట్టణంలోని చంద్రుగూడెం మజీదు ప్రాంగణంలో ఆరోజు ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేస్తున్న కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా ముస్లిం కుటుంబాల వారికి దుస్తుల పంపిణి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు హాజరు కావాలని తహసిల్దార్ కోరారు.

## వికలాంగులకు బస్సు పాసుల పంపిణీ



**మల్యాల, ప్రభాత వార్త:**

ఆర్టీసీ బస్సులలో వికలాంగులకు రాయితీపై ప్రయాణించేందుకు బస్ పాసులను అందజేస్తున్నట్లు జగిత్యాల డిపో మేనేజర్ వెంకట నర్సప్ప తెలిపారు. మల్యాల మండల కేంద్రంలోని అర్హులైన పలువురు వికలాంగులకు బస్సు పాసులను ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ.... ప్రయాణీకులకు మెరుగైన సేవలతో పాటు రాయితీపై వికలాంగులకు బస్సు పాసులను నేరుగా గ్రామాలకు వెళ్ళి అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు వాహనాలను నిర్వహించి వాటి వల్ల ప్రమాదాల నిర్మూలన తో పాటు సురక్షితమైన గమ్యానికి ఆర్టీసి ఒకటే మార్గమని ఈ సందర్భంగా డిఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల మండల జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, బిఆర్ఎస్ నాయకులు జనగాం శ్రీనివాస్, ఫ్యాక్స్ చైర్మన్ రామలింగారెడ్డి, ఆర్టీసీ సిబ్బంది కొక్కుల లక్ష్మీకాంత్, వినయ్ కుమార్, పాల్గొన్నారు.

# చికెన్ కొనేటట్టు లేదు .. తినేటట్టు లేదు

## పసరలో సిండికేట్‌గా మారిన వ్యాపారులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
చికెన్ కొనేటట్టు లేదు తినేటట్టు లేదు అని పసర గ్రామస్తులు అంటున్నారు. సామాన్యుడు చికెన్ కొని పరిస్థితులు లేవు. ములుగులో చికెన్ ధర 180/- ఉండగా పక్క గ్రామమైన గోవిందరావుపేటలో రూ.200 కిలో చికెన్ విక్రయిస్తున్నారు. పసరలో మాత్రం రూ.240 చికెన్ అమ్ముతున్నారు. చికెన్ కన్నా చేపలు మిన్న అన్నట్టుగా రూ.150 కేజీ చొప్పున చేపలనుకుంటున్నారు. చేపలు పట్టే ప్రదేశానికి వెళ్లగలిగిన వాళ్లకు రూ.100లకు కిలో చేపలు దొరుకుతున్నాయి. ప్రతి ఆదివారం, అంగడి నడిచే మంగళవారం సుమారు రెండు నుంచి నాలుగు క్వింటాలకు పైగా చేపల విక్రయాలు నడుస్తున్నాయి. వాస్తవంగా మండలంలో అతిపెద్ద పాపులేషన్ ఉన్న గ్రామం పసర. ఉద్యోగులు వ్యవసాయ కూలీలు రైతులు అత్యధికంగా ఈ గ్రామంలో నివసిస్తూ ఉంటారు. అంతేకాక సుమారు 20 గ్రామాలకు పైగా సమీప గ్రామాల నుండి ప్రతినిత్యం అవసరాల నిమిత్తం కొనుగోలు నిమిత్తం ఆరోగ్యం కొరకు ఇతరత్రా పసర రావాల్సిందే. ఇలాంటి పాపులేషన్ పరిస్థితుల్లో వ్యాపారాలు జోరుగా సాగుతాయి. దీనిలో చికెన్ వ్యాపారం ఒకటి ఇక్కడ పేపర్ రేటుకు విక్రయించకుండా ఇక్కడ సిండికేట్‌గా విక్రయిస్తూ వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు. ఇప్పటికే సిండికేట్‌గా విక్రయిస్తూ వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు. ఇప్పటికే చాలామంది పక్క గ్రామమైన గోవిందరావుపేటకు పెళ్లి తక్కువ ధరలో చికెన్ తీసుకొని వస్తున్నారు. కోళ్లను వేసే సంస్థ అందరికీ ఒకటే అయినప్పుడు ఒక ధర ఉండకుండా వేర్వేరు ధరలు ఎందుకు అమ్ముతున్నారని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు.

### అధికారుల అండదండలతోనే చికెన్ వ్యాపారం

అధికారుల అండదండలతోటే చికెన్ వ్యాపారం నడుస్తుందని ప్రజలు తెలుపుతున్నారు. వ్యాపారులు రహదారుల మీదికి వచ్చి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగే విక్రయిస్తున్న అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. అధికార యంత్రాంగానికి మామూల్లు ముడుతున్నందున చికెన్‌పై స్పందించడం లేదని కొందరు బాహాటంగానే తెలుపుతున్నారు. వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పడి వేస్తున్న ఇష్టం ఉన్న ధరకు అమ్ముతున్న చికెన్‌లో నాణ్యత ఉందా లేదా అని చూడకుండా వ్యవహరిస్తున్నారంటే దాని అర్థం అదే కదా అని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టి ప్రజల ప్రశ్నకు సమాధానం చెప్పాలని అంటున్నారు.

### నాణ్యత విషయంలో

నాణ్యత విషయంలో వరుస కథనాలు వెలువడిన నేపథ్యంలో కొందరు బిర్యానీ ప్రియులు స్థానికంగా బిర్యాని తినకుండా దూర ప్రాంతాల నుండి చికెన్ బిర్యాని పార్సెల్ తెచ్చుకుంటున్నామని తెలుపుతున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితులను చికెన్ ప్రియులు ఎదుర్కొంటున్నారు. వినియోగదారుల కష్టాలు తీరేదీ ఎన్నాడు ఈ సమస్యకు పరిష్కారం దొరికేది ఎక్కడ అని సతమతమవుతున్నారు.

### ఇష్టారాజ్యంగా చికెన్ అమ్మకాలు కంచర్ల లక్ష్మీనారాయణ పసర గ్రామస్తుడు

గత సంవత్సరకాలం నుండి పసర గ్రామంలోని చికెన్ వ్యాపారులు అంత ఏకమై జిల్లాలోనే ఎక్కడా లేనివిధంగా కేజీకి రూ.60 అదనంగా అమ్మకాలు కొనసాగిస్తున్న ఈ విషయంపై కొందరి అధికారులకు సమాచారం ఇచ్చిన పత్రికల్లో కథనాలు వచ్చిన ఎవరు పట్టించుకోవడంలేదని, ఇకనైనా అధికారులు స్పందించి చికెన్ ధరను నియంత్రించి పేపర్ రేటుకు అమ్మకాలు జరిగేలా చూడాలి ఆయన కోరారు.



# వార్త కథనంతో కదిలిన అధికార యంత్రాంగం

వారం రోజుల్లో సమస్య పరిష్కారిస్తామని హామి ఇచ్చిన ఆర్టీసి డీఎం

వార్త కథనానికి స్పందన






**నల్లబెల్లి, ఏప్రిల్ 16, ప్రభాతవార్త**
ఈ నెల 12న నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండు సమీపంలో గల మరుగుదొడ్ల సమస్యపై 'మరుగుదొడ్లు ఉన్నా ఇబ్బందులు తప్పవా' అని కథనం ప్రచురితం కావడంతో స్పందించిన నర్సంపేట ఆర్టీసి డీఎం విజయ మాధురి ఈ సమస్యపై ఆదివారం మండల కేంద్రానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం గ్రామస్తులను, ప్రయాణికులను బస్టాండు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దీంతో గ్రామస్తులు ప్రయాణికులు మరుగుదొడ్ల సమస్యలతో పాటు బస్సుల రాకపోకల సమయ సూచిక ఏర్పాటు మంచినీటి వసతి, నల్లా కనెక్షన్లు బస్టాండు భవనంలో ఫ్యాన్లు, ఏర్పాటు చేయాలని పేర్కొనడంతో స్పందించిన డీఎం విజయమాధురి వారం రోజుల్లో సమస్యలన్నింటిని పరిష్కరించడంతో పాటు మరుగుదొడ్లకు సంబందించిన సమస్యను పూర్తిగా పరిష్కరించి వినియోగంలోకి తెస్తామని ఆమె హామి ఇచ్చారు. అనంతరం వార్త కథనంతో మమేకమై కదిలిని వివిధ సంఘాల నాయకులు బస్టాండు సమీపంలో గల మరుగుదొడ్ల ముందు కూర్చొని వెంటనే సమస్య పరిష్కరించాలని నిరసన తెలుపడంతో వారికి సైతం డీఎం వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో వారు నిరసనను విరమించారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఆర్టీసి గైడ్ మైపాల్, సిబ్బంది రవి, స్థానికులు, ప్రయాణికులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎబివిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ప్రశాంత్, రజిత, రవి, వినోద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభాతవార్తను అభినందించిన మండల ప్రజలు, ప్రయాణికులు..**
నల్లబెల్లి బస్టాండు సమీపంలో గల మూత్రశాలలు మరుగుదొడ్లు గత ఆరు నెలలుగా మూతపడి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోవడంతో దీనిపై వార్త కథనం ప్రచురితం కావడంతో స్పందించిన సంబంధిత శాఖాధికారులు వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో ప్రయాణికులు, మండల ప్రజలు ప్రభాతవార్తను అభినందించారు.

# రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి

**పాలకుర్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**
తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ హైదరాబాద్‌లోని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. రజక వృత్తిదారుల సంఘం 250యూనిట్ల అందించామని మోడ్రన్ దోబిగాట్స్ అన్ని జిల్లాలో మున్సిపల్ కేంద్రాలలో నిర్మిస్తున్నామని, మరిన్ని సంక్షేమ పథకాలు రజకులకు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నరేష్, ఆశయ్య, ఏదునూరి మదార్, ఉపేందర్, భూమరంగయ్య, లొంక ఐలయ్య, రమేష్, మల్లేశ్, కొండయ్య, కొమురయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎవరిని నమ్మించి మోసంచేసేందుకు నిరుద్యోగ మార్చ్..!

### పేపర్‌లీక్ చేసి బుకాయిస్తున్న దొంగ బండిసంజయ్..!!

### తంబాకు బ్యాచ్‌కు చదువుల విలువ ఏం తెలుసు..

### ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రశ్నపత్రం లీక్‌చేసి బుకాయిస్తున్న దొంగ బండి సంజయ్ అని, ఎవరిని నమ్మించి మోసం చేసేందుకు నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం తెలంగాణ శాసనసభా పక్ష కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, రాష్ట్ర వికలాంగుల కార్పోరేసన్‌సంస్త చైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డితో కలిసి శాసనమండలి సభ్యులుపోంచపల్లి శ్రీనివాస్‌రెడ్డి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ శనివారం జరిగిన బీజేపీ నిరుద్యోగ మార్చ్‌పై ఆయన ధ్వజమెత్తారు. ఎవరిని నమ్మించి మోసం చేసేందుకు నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది బీజేపీ నిరుద్యోగ మార్చ్ అని, అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ ఉద్యోగాలు ప్రకటిస్తే చదువులు పక్కపెట్టండని పిలుపునిచ్చిన మూర్ఖుడు బండి సంజయ్ అని విమర్శించారు. బండి సంజయ్‌కి కేంద్ర ప్రభుత్వ ఖాళీలు జాబితా చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ ప్రకటించిన కోటి ఉద్యోగాలు ఎక్కడ పోయాయని, 22కోట్ల మంది నిరుద్యోగులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, 2021, మార్చి నాటికి పదిలక్షల కేంద్రం కొలువులు ఖాళీగా ఉన్నాయని స్వయాన లోకసభ స్పష్టం చేసిందన్నారు. తొమ్మిదేళ్ల బీజేపీ పాలనలో 90లక్షల ఉద్యోగాలకు పైగా మీరే పీకేశారని ఆరోపించారు. ఆర్‌ఆర్‌బి, ఎస్‌ఎస్‌సీ సహా కేంద్ర రిక్రూట్‌మెంట్లు ఎటుపోయాయని, రైల్వేలో బ్యాక్‌లాగ్ పోస్టులు కాళీల భర్తీచేసే సోయి లేదన్నారు. కేంద్రంలో ఎల్‌ఐసీ, బీఎస్‌ఎన్‌ఎల్ సహాయ తొమ్మిది ప్రభుత్వ రంగసంస్థలను అమ్మి ఉద్యోగుల పొట్టకొట్టింది ఎవరని, ఉన్న ఉద్యోగాలకు ఎసరుపెట్టింది ఎవరని ప్రశ్నించారు. బీజేపీ తొమ్మిదేళ్లపాలనలో భర్తీచేసిన ఉద్యోగాలు ఎన్ని.. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీమీద శ్వేతప్రతం విడుదల చేసే దమ్ముందా అని ప్రశ్నించారు. నీళ్లు నిదులు, నియామకాలు నినాదంపై పుట్టిన రాష్ట్రం తెలంగాణ అని, రెండులక్షలకు పైగా ఐటీ ఉద్యోగాలు ఇచ్చారని, విద్యాసంస్థల ద్వారా లక్ష ఉద్యోగాల భర్తీ జరిగిందన్నారు. మళ్లీ కొత్త ఉద్యోగాల కోసం నిరుద్యోగార్తులు సీరియస్‌గా ప్రిపేర్ అవుతున్నారన్నారు. వారి ప్రిపరేషన్‌ను చెడగొట్టేందుకు వారి మనోభావాల్లో విషం నింపేందుకు మీ రాజకీయ పదంకోసం మార్చ్‌లు పెడుతున్నారన్నారు. హన్మకొండ



ఎడ్యుకేషన్ హబ్, విద్యావాతావరణాన్ని నిరుద్యోగుల శిక్షణను పూర్తిగా చెదరగొట్టే విషనాగులని ఆరోపించారు. డబుల్‌ఇంజన్ సర్కార్లలో పేపర్ లీకులు కనిపించడం లేదా అని, గుజరాత్‌లో 13సార్లు పేపర్లు ఎందుకు లీకయ్యాయన్నారు. మధ్యప్రదేశ్, యూపీ, మహారాష్ట్రలలో లీకేజీలకు సమాధానం ఎవరు చెబుతారన్నారు. తెలంగాణలో పకడ్బందీగా పరీక్ష విధానం ఉందని, దానిని చెదరగొట్టేందుకు బీజేపీ దొంగలను దొడ్డిదారిన టీఎస్‌పీఎస్‌సీలోకి చొప్పించారని, ఇక చివరగా లాభం లేదని టెన్త్‌పేపర్ స్వయంగా బీజేపీ అధ్యక్షుడి హోదాలో లీక్ చేశారని ఆరోపించారు. పేపర్ లీక్‌చేసి బుకాయిస్తున్న దొంగ బండిసంజయ్ అని, టీఎస్‌పీఎస్‌సీ విచారణకు ఎందుకు హాజరుకావని ప్రశ్నించారు. పేపర్ లీకేజీ కేసులో పోలీసు విచారణకు ఎందుకు సహకరించవని, ఫోన్‌లు ఎందుకు డిపాజిట్ చేయడం లేదని ప్రశ్నించారు. తంబాకు బ్యాచ్‌కు చదువులు విలువలు, కొలువుల విలువలు ఏం తెలుస్తుందని బీజేపీ నాయకులపై ధ్వజమెత్తారు.